ప్రజాశక్తి

శుక్రవారం 26 ఏప్రిల్ 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

ముగిసిన నామినేషన్లు!

గుంటూరు జిల్లాలో 228, పల్నాడులో 206 దాఖలు - రిటర్నింగ్ అధికారుల ఎదుట నేడు పరిశీలన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల దాఖలు ప్రక్రియ గురువారం ముగిసింది. గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని 14 అసెంబ్లీ నియోజకవర్గాలు, గుంటూరు, నర్సరావుపేట లోక్‌సభ నియోజకవర్గాలకు భారీగా నామినేషన్లు దాఖలయ్యాయి. వీటిని అభ్యర్థుల సమక్షంలో అధికారులు శుక్రవారం పరిశీలిస్తారు. పరిశీలనకు అవసరమయ్యే ధ్రువపత్రాలను తీసుకుని అభ్యర్థులంతా ఆయా రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలకు రానున్నారు. ఒకవేళ అభ్యర్థులు రాకపోయినా వారి తరుపున న్యాయవాదులు, పార్టీల సీనియర్లు అధికారుల ఎదుట హాజరు కానున్నారు. ఏ ఒక్క ధ్రువపత్రం సరిగా లేకున్నా నామినేషన్ తిరస్కరించాలని ప్రత్యర్థి పార్టీల వారు అధికారులపై వత్తిడి తెచ్చే అవకాశం ఉండటంతో ఓరిజినల్ ధ్రువపత్రాలతో పరిశీలనకు హాజరు కానున్నారు. ఈనెల 18 నుంచి 25 వరకు దాఖలైన నామినేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి.

గుంటూరు పార్లమెంటు నియోజకవర్గానికి 47 మంది, తాడికొండ అసెంబ్లీ నియోజకవర్గానికి16 మంది, మంగళగిరిలో 44 మంది, తెనాలి 20 మంది, ప్రత్తిపాడు 15 మంది, పొన్నూరు 18 మంది, గుంటూరు తూర్పులో 29 మంది, గుంటూరు పశ్చిమ నుంచి 39 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. పల్నాడు జిల్లాలో నర్సరావుపేట లోక్‌సభ స్థానానికి 27 మంది, పెదకూరపాడు అసెంబ్లీ నియోజకవర్గానికి 26 మంది, చిలకలూరిపేట 33, నరసరావుపేట 25, సత్తెనపల్లి 22, వినుకొండ 24, గురజాల 25, మాచర్ల 24 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. మొత్తంగా గుంటూరు జిల్లాలో 228 మంది పల్నాడు జిల్లాలో 206 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖల చేశారు. కొన్ని చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగానే సాగింది. ప్రధాన పార్టీల అభ్యర్థులంతా భారీ ర్యాలీలతో నామినేషన్లకు తరలి వచ్చారు. నామినేషన్ల దాఖలు రోజునే పలువురు అభ్యర్థులు బల ప్రదర్శనలకు పూనుకున్నారు. ప్రధానంగా ఎన్‌డిఎ కూటమితో వైసిపి మధ్య ప్రధాన పోటీ ఉంటుందని భావిస్తున్నారు. అయితే ఇండియా వేదిక తరుపున కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ అభ్యర్థులు సాధించే ఓట్లు ప్రధాన పార్టీల అభ్యర్థుల గెలుపు ఓటములు నిర్ధేశించే పరిస్థితి నెలకొంది.

వినుకొండలో ఇండియా వేదిక తరుపున కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న చెన్న శ్రీనివాసరావు

బాబు పొత్తు-జగన్ తొత్తు

- మేలు చేయని మోడీకి ఇద్దరి ఊడిగం
- నీటిపారుదల పట్టని మంత్రి అంబటి
- గుంటూరు, సత్తెనపల్లి సభల్లో షర్మిల ధ్వజం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి/సత్తెనపల్లి రూరల్

రాష్ట్రానికి ఎటువంటి మేలూ చేయని ప్రధానమంత్రి నరేంద్రమోడీకి టిడిపి, వైసిపి ఊడిగం చేస్తున్నాయని పిసిసి అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం గుంటూరు తూర్పు, సత్తెనపల్లి నియోజకవర్గాల్లో ఆమె పర్యటించారు. ఈ సభల్లో షర్మిల మాట్లాడుతూ చంద్రబాబు మోడీతో పొత్తు పెట్టుకుంటే జగన్ తొత్తుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకపోయినా జగన్ అడగరన్నారు. చంద్రబాబుకూడా గతంలో మోడీని తిట్టి ఇప్పుడు పొత్తు పెట్టుకున్నారని అన్నారు. తాను వైఎస్ వారసురాలిని కాదని విమర్శిస్తున్న జగన్ అసెంబ్లీలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని తిట్టి తన తల్లి విజయమ్మను కన్నీరు పెట్టించిన బొత్స సత్యనారాయణ తండ్రి లాంటి వారని చెప్పడం ఆయన రాజకీయ అవకాశ వాదానికి నిదర్శనమన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వారసుడు జగన్ కాదని, మోడీ వారసుడని, ఆయనకు దత్తపుత్రుడని ఎద్దేవా చేశారు. టిడిపి, వైసిపి పాలనలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమా రాలేదన్నారు. నాగార్జునసాగర్ కాల్వలను

2లో

సిపిఎం ఎన్నికల ప్రణాళికను ఆవిష్కరిస్తున్న గుంటూరు విజయ్‌కుమార్, ఇతర నాయకులు

కుట్రల మోడీని సాగనంపాలి

- రాజ్యాంగ విలువల రక్షణ కోసం ఇండియా వేదిక బలపర్చిన అభ్యర్థులను గెలిపిద్దాం
- సిపిఎం ఎన్నికల మేనిఫెస్టో ఆవిష్కరణలో పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

దేశంలో చరిత్రాత్మక ఎన్నికలు జరగబోతున్నాయని, అబద్ధాలతో, మోసపూరిత కుట్రలు కుతంత్రాలతో పాలన సాగిస్తు మూడోసారి అధికారంలోకి రావాలని చూస్తున్న మోడీకి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ అన్నారు. రాజ్యాంగాన్ని, మౌలిక విలువలను, లౌకికతత్వాన్ని, ఫెడరల్ విధానాన్ని కాపాడుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట కోటప్పకొండ రోడ్డులోని సిపిఎం కార్యాలయంలో సిపిఎం ఎన్నికల ప్రణాళికను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ ఒక మతాన్ని లక్ష్యంగా చేస్తూ ప్రధాని మాట్లాడుతున్న తీరు ఎన్నికల నిమమావళికి, రాజ్యాంగానికీ విరుద్ధమన్నారు.

2లో

సాగర్ కుడికాల్వకు నీటి విడుదల నిలిపివేత

ప్రజాశక్తి - విజయపురిసౌత్

నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడికాల్వకు నీటి విడుదలను అధికారులు గురువారం నిలిపే శారు. సాగర్ ప్రాజెక్టు కుడికాల్వ నుంచి తాగునీటి నిమిత్తం 8 టీఎంసీలను 17 రోజుల పాటు విడుదల చేశారు. వాటా పూర్తి కావడంతో సరఫరాను ఆపేశామని అధికారులు తెలిపారు.

లాసెట్ దరఖాస్తు గడువు పొడిగింపు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆంధ్రప్రదేశ్ లో న్యాయ శాస్త్ర కోర్సుల్లో ప్రవేశాలకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న ఏపీ లా కామన్ ఎంట్రన్స్ టెస్ట్, ఏపీ పోస్ట్ గ్రాడ్యుయేషన్ లా కామన్ ఎంట్రన్స్ టెస్ట్-2024 నోటిఫికేషన్‌కు సంబంధించి దరఖాస్తు గడువును పొడిగించినట్లు లా సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ బి.సత్యనారాయణ తెలిపారు. విద్యార్థుల అభ్యర్థనల మేరకు మే 4వ తేదీ వరకు ఏపీ లా సెట్, పీజీ లా సెట్-2024కు అపరాధ రుసుం లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

ఉత్సాహపరిచిన కోయ నృత్యం.. సందేశాత్మక కళా రూపం..

- సిపిఎం మంగళగిరి నియోజకవర్గ అభ్యర్థి జొన్నా శివశంకరరావు విజయాన్ని కాంక్షిస్తూ భారీ ప్రదర్శన
- హారతులతో స్వాగతం పలికి సంపూర్ణ మద్దతు
- ఎన్‌డిఎ కూటమి, వైసిపి విధానాలపై నాయకుల విమర్శలు

2లో

వర్సిటీ అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సహకారం దోహదం

రెండోరోజు పర్యటనలో అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థులతో నాక్ బృందం సమావేశం

ప్రజాశక్తి - ఏఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల పాత్ర చాలా ఉంటుందని నాక్ పీర్ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ రాజేష్ సింగ్ అన్నారు. వర్సిటీలో నాక్ మూడ్రోజుల పర్యటనలో భాగంగా రెండవ రోజైన గురువారం రాజేష్‌సింగ్ అధ్యక్షతన అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థుల సంఘాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వర్సిటీ అభివృద్ధిపై వారిని అడిగి వర్సిటీ కల్పిస్తున్న సౌకర్యాలు, రాయితీలు, ఉద్యోగాల కల్పన, బెస్టు ప్రాక్టీసెస్ వంటి విషయాలను తెలుసుకున్నారు. తొలుత చైర్మన్ ప్రొఫెసర్ రాజేష్ సింగ్‌తో కలిపి మరొక సభ్యుడు ప్రొఫెసర్ అనిల్ కుమార్ మహాపాత్ర బృందం ఇంజినీరింగ్ కళాశాలలోని పూర్వ విద్యార్థుల సంఘం, కార్యాలయం ఐక్యుఎసి విభాగం, ఇన్నోవేటివ్ సెంటర్లు, టెక్నాలజీ సెంటర్‌ను పరిశీలించారు. అనంతరం అంబేద్కర్ గ్రంథాలయంలో నూతనంగా ప్రారంభించిన డిజిటల్ లైబ్రరీని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం విదేశీ విద్యార్థుల విభాగంలో విదేశీయులతో మాట్లాడి వారికి కల్పిస్తున్న వసతి సౌకర్యాలను పరిశీలించారు. ఆంగ్లభాష విభాగం, పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, సెంటర్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ విభాగాలను పరిశీలించి విద్యార్థులతో ఉద్యోగులతో మాట్లాడారు.

మానవతా విలువలతో విద్యనందించండి

శ్రీ రమా పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవంలో ఎమ్మెల్సీ లక్ష్మణరావు

ప్రజాశక్తి - వినుకొండ

పాఠ్యాంశాలతో పాటు మానవతా విలువలు జోడించి విద్యను అందించాలని, విద్య ద్వారానే సమాజంలో పేదల జీవితాల్లో వెలుగులు నిండుతుందని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. బుధవారం రాత్రి శావల్యాపురం శ్రీ రమా పబ్లిక్ స్కూల్ 24వ వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సభకు పాఠశాల కరస్పాండెంట్ కె.వి.ఆర్ మోహన్ చందు అధ్యక్షత వహించారు. లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యతోపాటు ఆటలు వారికి ఆసక్తి కలిగే అంశాలను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. పేదరికాన్ని జయించాలంటే విద్య మార్గమని, తల్లిదండ్రులు తమ పిల్లలను సక్రమమైన మార్గంలో నడపాలని చెప్పారు. అనంతరం యుటిఎఫ్ సీనియర్ నాయకులు అప్పరాజు నాగేశ్వరరావు, పల్నాడు విజ్ఞాన కేంద్ర కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్, జన విజ్ఞాన వేదిక జిల్లా కోశాధికారి సిహెచ్ చలపతిరావు, ముండ్రు హనుమంతరావు మాట్లాడారు.

వైసిపి అభ్యర్థుల పేర్లు ఉన్న మహిళలతో నామినేషన్లు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు పశ్చిమ, మంగళగిరిలో పోటీ చేస్తున్న వైసిపి అభ్యర్థులు విడదల రజనీ, మురుగుడు లావణ్యను ఇబ్బంది పెట్టేందుకు ఇదేపేర్లతో ఉన్న ఇద్దరు మహిళలతో టిడిపి నాయకులు నామినేషన్లు వేయించారనే ఆరోపణలు వచ్చాయి. గుంటూరు పశ్చిమ నుంచి మంత్రి విడదల రజనీ పోటీ చేస్తుండగా విడదల రజనీ అనే మరోమహిళలో ఇండిపెండెంట్‌గా నామినేషన్ దాఖలు అయింది. ఇదేరీతిలో మంగళగిరిలో వైసిపి అభ్యర్థి మురుగుడు లావణ్యకు పోటీగా ఇదేపేరుతోఉన్న మరో మహిళతోనామినేషన్‌దాఖలు చేశారు. వీరిని వైసిపి వారు అడ్డుకోగా టిడిపివారు నామినేషన్లకు పురమాయించారు. మంగళగిరి టిడ్కో ఇళ్లలో ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్న లావణ్యను వైసిపివారు నిర్బధించినట్టు ప్రచారంజరిగింది. చివరికి ఆమె తరుపున ఇద్దరు వ్యక్తులు నామినేషన్లు వేశారు.గుంటూరు విడదల రజనీ అనే మరో మహిళను వైసిపివారు అడ్డుకోగా ఆమె నగరంపాలెం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని న్యాయవాది శోభారాణి తెలిపారు. ఎట్టకేలకు విడదల రజనీ అనే మహిళ చేత నామినేషన్ దాఖలుచేయించారు.

ఉత్సాహపరిచిన కోయ నృత్యం.. సందేశాత్మక కళా రూపం..

- సిపిఎం మంగళగిరి నియోజకవర్గ అభ్యర్థి జొన్నా శివశంకరరావు విజయాన్ని కాంక్షిస్తూ భారీ ప్రదర్శన
- హారతులతో స్వాగతం పలికి సంపూర్ణ మద్దతు
- ఎన్‌డిఎ కూటమి, వైసిపి విధానాలపై నాయకుల విమర్శలు

ప్రజాశక్తి-తాడేపల్లి

ఇండియా వేదిక బలపరిచిన మంగళగిరి నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి జొన్నా శివశంకరరావు విజయాన్ని కాంక్షిస్తూ గురువారం రాత్రి ఉండవల్లి సెంటర్‌లోని జామాయిల్ తోట నుంచి తాడేపల్లి వరకు సాగిన వివిధ కళా ప్రదర్శనలు ప్రజలను విశేషంగా ఆకర్షించాయి. కోయ నృత్యాలు... డప్పుల దరువులు... ప్రజా నాట్యమండలి కళారూపాలతో ఉండవల్లి సెంటర్, తాడేపల్లి దద్దరిల్లాయి. దారి పొడవునా ప్రజలు ఆసక్తిగా ఈ ప్రదర్శనను తిలకించారు. బిజెపి, టిడిపి, వైసిపి, జనసేన పార్టీల స్వార్థ రాజకీయాలను ఎండగడుతూ ప్రజానాట్య మండలి కళారూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రైతులు పద్మనాభరెడ్డి, కోటిరెడ్డి రైస్ మిల్లు వద్ద శివశంకరరావుకు స్వాగతం పలికి ఆయన పాటు కలిసి నడిచారు. ప్రదర్శన ప్రారంభంలో సినీనటుడు, దర్శకులు గాదె నాగభూషణం తన కుటుంబంతో పాటు అభ్యర్థికి తిలకం దిద్ది హారతులిచ్చారు. దారి పొడవునా మహిళలు స్వాగతం చెప్పి సిపిఎం అభ్యర్థికి మద్దతు పలికారు. తాడేపల్లి బోసుబొమ్మ సెంటర్‌లో విశ్రాంత లెక్చరర్ పలగాని గాంధీ, వ్యాపారవేత్త పలగాని నాగేశ్వర రావు, లక్ష్మణ, నాగబాబు, రామకృష్ణ తదితరులు పూలమాలలు వేసి స్వాగతం పలికారు. సిపిఎం అభ్యర్థి ఓట్లు అభ్యర్థిస్తూ సాగిన ఈ ప్రదర్శన తాడేపల్లి పట్టణంలోని నెహ్రూ బొమ్మ సెంటర్ వరకు సాగింది.

ఈ సందర్భంగా ఉండవల్లి సెంటర్‌లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య, నెహ్రూబొమ్మ సెంటర్‌లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సూర్యారావు, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మూడు నల్లచట్టాలను తెచ్చి రైతుల ఉసురు తీసిందన్నారు. పార్లమెంట్ సాక్షిగా రైతుల పోరాటం సందర్భంగా ఇచ్చిన హామీలను మోడీ ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. రైతులతోపాటు ఏ రంగంలోని ప్రజలూ సంతోషంగా లేరని చెప్పారు. కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్పు చేసి నిర్వీర్యం చేశారన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న బిజెపిని ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన పాపం బిజెపితో పాటు వైసిపి, టిడిపిదేనన్నారు. ప్రత్యేక హోదా ఇవ్వకుండా ద్రోహం చేసిన బిజెపితో రాష్ట్రంలోని మూడు పార్టీలు ఎందుకు అంటకాగుతున్నాయో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సిపిఎం అభ్యర్థి జొన్నా శివశంకరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా తాడేపల్లిలో కార్పొరేషన్ పన్నులు విపరీతంగా పెంచారని, ఇళ్ల నిర్మాణానికి సిఆర్‌డిఎ పెడుతున్న నిబంధనలు ఇబ్బందికరంగా మారాయని చెప్పారు. ఇండియా వేదిక అభ్యర్థులను ఆదరించాలని, ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి, తాడేపల్లి రూరల్, పట్టణ కార్యదర్శులు డి.వెంకటరెడ్డి, బి.వెంకటేశ్వర్లు, నాయకులు డి.శ్రీనివాసకుమారి, కె.కరుణాకరరావు, ప్రజానాట్య మండలి రాష్ట్ర నాయకులు గాదె సుబ్బారెడ్డి, సిపిఐ నాయకులు టి.వెంకటయ్య పాల్గొన్నారు.

కుట్రల మోడీని సాగనంపాలి

(మొదటి పేజీ తరువాయి)

ఈ నేపథ్యంలో దేశ భవిష్యత్తు బాగుండాలన్నా, ఔన్నత్యం కాపాడబడాలన్నా బిజెపిని ఓడించి తీరాలన్నారు. పల్నాడు జిల్లాలో పార్లమెంటు స్థానంతో పాటు 7 అసెంబ్లీ స్థానాల్లో ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అవకాశవాద రాజకీయాలకు ప్రజలు తమ ఓటుద్వారా బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపితో ఎందుకు పొత్తు పెట్టుకున్నారని టిడిపి, జనసేన పార్టీలను ప్రశ్నించారు. బిజెపిని ప్రశ్నించలేని స్థితిలో వైసిపి ఉందని, టిడిపి, జనసేనతో విమర్శలను సరిపెడుతోందని అన్నారు. అవకాశవాద రాజకీయాల కోసం వైసిపి, టిడిపి కుర్చీలాట ఆడుతున్నాయని, అంతా కలిసి ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. విభజన హామీలు అమలు చేయలేదని, రాజధాని నిధులు, పోలవరం, కడప ఉక్కు పరిశ్రమ, ఓడరేవులు, విశాఖ రైల్వే జోన్ ఇవ్వకుండా రాష్ట్రానికి బిజెపి తీరని అన్యాయం చేసిందని అన్నారు.

సిపిఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య మాట్లాడుతూ మతతత్వ బిజెపిని, దానితో జతకట్టిన టిడిపి, జనసేన, నిరంకుశ వైసిపిని ఓడించాలన్నారు. వామపక్షాలు బలపడితేనే శ్రామిక, కార్మిక వర్గానికి మునుగడ ఉంటుందన్నారు. బ్రిటీష్ కాలం నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రద్దు చేస్తోందని, 8 గంటల పని విధానం, సమ్మె హక్కులను కాలరాస్తోందని అన్నారు. కార్మిక శక్తిని కార్పొరేట్లకు దోచిపెట్టె కుట్రలకు బిజెపి పాల్పడుతోందన్నారు. కార్మిక, ఉద్యోగ, ప్రజా, రైతు వ్యతిరేక చట్టాల అమలుకు పూనుకుంటోందని, ఈ నేపథ్యంలో బిజెపి నుండి దేశాన్ని కాపాడుకోవడం కోసం ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.ఆంజనేయ నాయక్, నాయకులు కె.రామారావు, డి.శివకుమారి, మల్లేశ్వరి, ఫాతిమా, ఎ.ప్రసాదరావు, మస్తాన్‌వలి, హుస్సేన్, రబ్బాని, సిలార్ మసూద్, సమైక్యాంధ్ర ముస్లిం జెఎసి రాష్ట్ర కన్వీనర్ షేక్ జిలాని మాలిక్ పాల్గొన్నారు.

బాబు పొత్తు-జగన్ తొత్తు

(మొదటి పేజీ తరువాయి)

ఆధునీకరిస్తామని, సాగునీరు అందిస్తానని గత ఎన్నికలప్పుడు చెప్పిన జగన్ ఆ పని చేయలేదని, మూడేళ్లుగా రబీ సీజన్లో పంటలే పండడం లేదని, పంట నష్ట పరిహారం అసలే ఇవ్వలేదని విమర్శించారు. చంద్రబాబు, జగన్ రైతులను పట్టించుకోలేదన్నారు. రాజశేఖర్‌రెడ్డి అయితే రుణమాఫీ చేశారని, వ్యవసాయ పెట్టుబడులను తగ్గించారని, సబ్సిడీలను ఇచ్చారని, రైతులకు ఆదాయాన్ని పెంచారని అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో సింగపూర్ లాంటి రాజధానిని కడతానని చెప్పి త్రీడీ గ్రాఫిక్స్ చూపించారే తప్ప రాజధాని కట్టలేదని విమర్శించారు. జగన్మోహన్‌రెడ్డి వచ్చాక మూడు రాజధానులు కడతానని చెప్పి ఒక రాజధాని కూడా కట్టలేదని విమర్శించారు. రాష్ట్రానికి రాజధాని లేదనే పరిస్థితిని తీసుకువచ్చిన చంద్రబాబు, జగన్‌కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కాల్వల ఆధునీకీకరణ గురించి పట్టించుకోని అంబటి రాంబాబు ఆ శాఖకు మంత్రిగా ఉండటం దురదృష్టకరం అన్నారు. రాంబాబుకు ఓటు వేస్తే ఇసుక మాఫీలు, లిక్కర్ మాఫీలు, గంజాయి మాఫీలు పెట్రేగిపోతున్నాయన్నారు. ఇండియా వేదిక అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ, మహిళలకు ఏడాదికి రూ.లక్ష సాయం, ఉచిత బస్సు ప్రయాణం ఉంటుందన్నారు. ప్రతిఏటా ఉద్యోగాల భర్తీ చేస్తామని, మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ ఇస్తామని తెలిపారు. ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ.400 కూలి, పంటలకు 50 శాతం లాంభం ఉండేలా మద్దతు ధర ఇస్తామని హామీనిచ్చారు. సత్తెనపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చుక్కా చంద్రపాల్‌కు, నరసరావుపేట పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న అలెగ్జాండర్ సుధాకర్‌కు హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

గుంటూరు సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ బిజెపి పాలనలో అంబేద్కర్ రాజ్యాంగం అమలు కాకుండా ఆర్‌ఎస్‌ఎస్ రాజ్యాంగాన్ని అమలులో ఉందన్నారు. మొదటి విడత ఎన్నికల్లో బిజెపి గ్రాఫ్ పడిపోవడంతో మోడీ కి ఓటమి భయం పట్టుకుందన్నారు. అందుకే హిందువులను రెచ్చగొట్టి ఎన్నికల్లో లబ్ధి పొందాలని యత్నిస్తున్నారని దుయ్యబట్టారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ మోడీ హయాంలో దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. పదేళ్లుగా నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని, 2014లో గాస్ సిలిండర్ ధర రూ.420 ఉంటే ఇప్పుడు రూ.1100 అయ్యిందని గుర్తు చేశారు. గుంటూరు పార్లమెంటు సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్, మంగళగిరి సిపిఎం అభ్యర్థి జొన్నా శివశంకరరావు, కాంగ్రెస్‌పార్టీ తూర్పు అభ్యర్థి మస్తాన్‌వలి, పశ్చిమ అభ్యర్థి జాన్‌బాబులను గెలిపించాలని కోరారు. సభల్లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు వణుకూరి శ్రీనివాసరెడ్డి, టి.ఆనంద్, సిపిఎం గుంటూరు నగర కార్యదర్శి కె.నళినీకాంత్, సత్తెనపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి చుక్కా చంద్రపాల్, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అలెగ్జాండర్ సుధాకర్, గురజాల ఎమ్మెల్యే అభ్యర్థి యలమందరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వై.రామచంద్రారెడ్డి, సత్తెనపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి జ్ఞానరాజు పాల్, నాయకులు మాదంశెట్టి వేదాద్రి, సిపిఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య,పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్, సత్తెనపల్లి రూరల్ మండలం, ముప్పాళ్ల మండల కార్యదర్శులు కార్యదర్శి పి.మహేష్, జి.బాలకృష్ణ, నాయకులు ఎ.వీరబ్రహ్మం, కె.శివదుర్గారావు, పి.సూర్యప్రకాశరావు, ఆర్.పూర్ణచంద్రరావు, ఎం.నరసింహారావు, బి.రామారావు, సిపిఐ నాయకులు ఇర్మియ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
గుంటూరు, పల్నాడు
3
శుక్రవారం 26 ఏప్రిల్ 2024

ముగిసిన నామినేషన్ల ఘట్టం

నియోజకవర్గం నుంచి 19 నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి-తెనాలి

ఈనెల 18న ప్రారంభమైన సార్వత్రిక ఎన్నికల నామినేషన్ ఘట్టం గురువారంతో ముగిసింది. తెనాలి నియోజకవర్గానికి మొత్తం 19 నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి ప్రఖర్ జైన్ వెల్లడించారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం చివరి రోజున కాంగ్రెస్ నుంచి డాక్టర్ చందు సాంబశివుడు, సిపిఐ(ఎంఎల్)లిబరేషన్ నుంచి శావల గోపాల్, ఇండిపెండెంట్లుగా గాదె రామకృష్ణన్, యంద్రపాటి అశోక్‌కుమార్, అన్నాబత్తుని పుష్ప, ఐతగోని శివకుమార్, కోట లక్ష్మణమూర్తి, నాదేశం జాతీయ పార్టీ తరఫున మాదవరపు నాగలక్ష్మి, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ నుంచి మదిర మనోహర్ నామినేషన్లు దాఖలు చేశారు. వైసిపి నుంచి అన్నాబత్తుని శివకుమార్, జనసేన, టిడిపి, బిజెపి కూటమి నుంచి నాదెండ్ల మనోహర్, కాంగ్రెస్ పార్టీ నుంచి షేక్ బషీద్, బహుజనసమాజ్ పార్టీ నుంచి కారుమంచి సునీల్ సందీప్, జైభారత్ నేషనల్ పార్టీ నుంచి షేక్ బాషా, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి జింకా మల్లిఖార్జునరావు, ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ నుంచి అమానుల్లాఖాన్ పఠాన్, ఇండిపెండెంట్లుగా తుమపాల నరేంద్ర, షేక్ జానిభాషా, తెలుగు జనతా పార్టీ నుంచి కొండూరి నాగరాజు నామినేషన్లు ధాఖలు చేశారు. ఇదిలా ఉంటే తొలుత కాంగ్రెస్ నుంచి షేక్ బాషిద్ నామినేషన్ దాఖలు చేసినప్పటికీ, కొన్ని ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో అధిష్టానం సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా కొనసాగుతున్న డాక్టర్ చందు సాంబశివుడు నామినేషన్ దాఖలు చేశారు. ఆయన వెంట సిపిఎం నాయకులు ములకా శివసాంబిరెడ్డి, కె.బాబుప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దారా రామకృష్ణ, జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ కూచిపూడి విజయ పాల్గొన్నారు.

నామినేషన్ దాఖలు చేస్తున్న డాక్టర్ చందు సాంబశివుడు

నామినేషన్ దాఖలు చేస్తున్న సిపిఐ(ఎంఎల్)లిబరేషన్ పార్టీ అభ్యర్థి శావల గోపాల్

ర్యాలీని ప్రారంభిస్తున్న డిఎంహెచ్ఒ

మలేరియా నివారణకు అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-గుంటూరు

ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ర్యాలీని డిఎంహెచ్ఒ డాక్టర్ కె.విజయలక్ష్మి జెండా ఊపి ప్రారంభించారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ప్లేకార్డులు చేతబూని, మలేరియా నివారణ చర్యలపై స్లోగన్స్ ఇస్తూ నగరంపాలెం మూడుబొమ్మల సెంటర్ వరకూ కొనసాగింది. ఈ సంవత్సరం నినాదం అయిన ' ప్రపంచ వ్యాప్తంగా సమానత్వం కోసం మలేరియా వ్యతిరేక పోరాటాన్ని ఉధృతం చేద్దాం' అన్న లక్ష్యంతో ప్రతి ఒక్కరూ చైతన్యవంతులు కావాలని డిఎంహెచ్ఒ తెలిపారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ ఎ.శ్రావణ్‌బాబు, డాక్టర్ కె.వి.సుబ్బరాజు, డాక్టర్ ఇ.అన్నపూర్ణ, జిల్లా మలేరియా అధికారి సుబ్బరాయనన్, అసిస్టెంట్ మలేరియా అధికారి రాజు నాయక్ పాల్గొన్నారు.

రేపటి నుండి కెఎల్‌పి స్కూల్లో వేసవి శిక్షణా శిబిరం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక జెకెసి కాలేజి రోడ్డులోని డాక్టర్ కెఎల్‌పి పబ్లిక్ స్కూల్లో ఏప్రిల్ 27వ తేదీ నుండి మే 27వ తేదీ వరకూ అన్ని తరగతుల విద్యార్థులకు వేసవి శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ వై.రథినిచౌదరి తెలిపారు. ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకూ వివిధ రకాల అంశాల్లో శిక్షణ ఉంటుందన్నారు. క్రికెట్, ఫుట్‌బాల్, త్రోబాల్, స్కేటింగ్, థైక్వాండ్, కర్రసాము, చెస్, వెస్టన్ డ్యాన్స్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, ఇన్‌స్ట్రుమెంటల్ మ్యూజిక్ అంశాలు ఉంటాయన్నారు. ఈ శిక్షణా తరగతులలో పాల్గొనే విద్యార్థులు తమ పేరును నమోదు చేసుకోవాలని ఇందుకోసం 0863-2350392 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

ఓటు హక్కు వినియోగంపై రేపు 2కె రన్

ప్రజాశక్తి - తెనాలి

సార్వత్రిక ఎన్నికలలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించేందుకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 27న 2కె రన్ నిర్వహిస్తున్నట్లు కమిషనర్ బి శేషన్న గురువారం తెలిపారు. తెనాలి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ప్రఖర్ జైన్ ఆధ్వర్యంలో స్థానిక ఐతానగర్ రజక ఐలమ్మ పార్కు నుంచి ఉదయం 6 గంటలకు ప్రారంభమయ్యే 2కె రన్ చినరావూరు సత్యనారాయణ లేక్ పార్క్ వరకు కొనసాగుతుందన్నారు. రెవెన్యూ, పోలీస్, విద్యాశాఖ, పురపాలక సంఘం, వివిధ శాఖల సిబ్బంది స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొంటారన్నారు.

నోటీసు
U/O 21R.54(1A)CPC
మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి
కోర్టు :: దరిశి
EP No : 49/2017
O.S.No : 151/2009
కిలారు సత్యనారాయణ .....D.H.R
వర్సెస్
యిందూరి రామిరెడ్డి .... J.Dr
To
యిందూరి రామిరెడ్డి, S/o జగన్నాదరెడ్డి
R/o అంకమ్మ గుడి దగ్గర, తక్కెళ్ళపాడు గ్రామం, ఫిరంగిపురం మండలం, గుంటూరు జిల్లా
పై నెంబరు గల పిటీషన్‌లో మీ యొక్క హాజరు నిమిత్తం తేది : 30-04-2024 వాయిదా అయ్యిఉన్నది. కావున సదరు తేదీన మీరు గం.10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల అక్షేపణలు తెలుపవలెను. లేని యెడల సదరు పిటీషన్ శ్రీకోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపరచమైనది.
// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //
వాయిదా తేది : 30-04-2024
పిటీషనర్ తరపు న్యాయవాది
నల్లపు సుబ్బారెడ్డి
కురిచేడు, ప్రకాశంజిల్లా
సెల్ : 9441582454

గుంటూరు తూర్పు ఆర్ఒ కార్యాలయాన్ని సందర్శించిన పరిశీలకులు

ప్రజాశక్తి-గుంటూరు

సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా, ఎన్నికల అబ్జర్వర్ ఎస్.పి.కార్తీక గురువారం గుంటూరు తూర్పు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో హెల్ప్‌డెస్క్‌ను, గురువారం వరకు అందిన నామినేషన్ల వివరాలను పరిశీలించారు. నగర కమిషనర్, తూర్పు రిటర్నింగ్ అధికారి కీర్తిచేకూరి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ మేరకు గుంటూరు తూర్పు నియోజకవర్గంకు ఈనెల 18 నుండి 25వ తేదీ వరకు అందిన నామినేషన్ల వివరాలను అబ్జర్వర్‌కి వివరించారు. ఈ సందర్భంగా అబ్జర్వర్ తూర్పు నియోజకవర్గంలోని ఓటర్లు, పోలింగ్ కేంద్రాల సంఖ్య, సమస్యాత్మక కేంద్రాల వివరాలు, నామినేషన్ల గురించి అడిగి తెలుసుకున్నారు.

నామినేషన్ల వివరాలు పరిశీలిస్తున్న ఎలక్షన్ అబ్జర్వర్ కార్తీక

గుంటూరు పశ్చిమ, తూర్పు నియోజకవర్గాల్లో 67 మంది నామినేషన్లు

ప్రజాశక్తి-గుంటూరు : సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గానికి ఈనెల 18 నుండి 25వ తేదీ వరకూ 29 మంది అభ్యర్థులు 43 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. 26వ తేదీ నుండి స్క్రూట్నీ చేసి, నిబంధనల మేరకు ఉన్న నామినేషన్ల వివరాలు వెల్లడిస్తామని నగర కమిషనర్, రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి తెలిపారు. ఈ నెల 29వతేదీ నామినేషన్ల ఉపసంహరణ అనంతరం తుది జాబితా ప్రకటిస్తామన్నారు.

పశ్చిమ నియోజకవర్గంలో 38 మంది నామినేషన్లు

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో 38 మంది అభ్యర్థులు 55 సెట్ల నామినేషన్లు దాఖలు అయినట్లు అదనపు కమిషనర్, పశ్చిమ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కె.రాజ్యలక్ష్మీ తెలిపారు.

ఎలుకల మందు తిని మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి - నాదెండ్ల

ఎలుకల పేస్టు తిని మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని గణపవరం రాజీవ్ గాంధీ కాలనీలో గురువారం చోటుచేసుకుంది. నాదెండ్ల ఎస్ఐ బలరాం రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గణపురం గ్రామానికి చెందిన మండల లక్ష్మి (37) కుమారుడు శివరాం గణపురం గ్రామంలో నివసిస్తున్నారు. ఆమె భర్త రాముడు సంవత్సరం క్రితం మృతి చెందాడు. ఆమె కుమారుడు శివరాం రేకులు పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. కుమారుడు రేకుల పని నిమిత్తం 10 రోజులు క్రితం నెల్లూరులో పనికి వెళ్లాడు. తల్లి మండల లక్ష్మి కుమారుని డబ్బులు పంపించమని అడగగా వెయ్యి రూపాయలు పంపించాడు. అవి సరిపోవని ఇంకా పంపించమని లేకపోతే చచ్చిపోతానని కొడుకుని బెదిరించినట్లు తెలిపారు. ఈ క్రమంలో బుధవారం ఎలుకల పేస్టు తిన్నది. తరువాత కడుపులో నొప్పి తో గిలగిలా కొట్టుకుంటుండగా ప్రక్కనున్న గమనించి ఆమెను వారు ఆటోలో చిలకలూరిపేట వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మండల లక్ష్మికి మెరుగైన వైద్యం కోసం గుంటూరు జిజిహెచ్ కి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు నాదెండ్ల ఎస్ఐ బలరా బసివి రెడ్డి తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

మహారాజశ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు
నరసరావుపేట.
I P.No.13/2024
Between:
1) చుక్కబొట్ల వెంకట నాగరాజు ...... పిటిషనర్
మరియు
R1) గుంటకలు శ్రీను S/o నరసయ్య,
R2) వంగపాటి శ్రీను S/o చంద్రయ్య,
R3) పూజల కొండలు S/o రామయ్య,
R4) సూపూరి వెంకట నరసమ్మ,
R1 To R4 R/o @. ముప్పాళ్ల గ్రామం, పోస్ట్, ఈపూరు మండలం, పల్నాడు జిల్లా.
R5) కుంభా శివయ్య S/o కోటయ్య (లేట్).
R/o ఎస్టీ కాలనీ, వి.రెడ్డిపాలెం గ్రామం,పోస్ట్, రొంపిచర్ల మండలం, పల్నాడు జిల్లా.
R6) మేకల నాగేశ్వరరావు S/o చెంచు రామారావు,
R/o ఎస్.సి కాలనీ, పెట్లూరివారిపాలెం గ్రామం,పోస్ట్, నరసరావుపేట మండలం, పల్నాడు జిల్లా.
పై నెంబర్ ఐపిలో పిటిషనర్ ఇందలి రెస్పాండెంట్స్ వద్ద నుండి చేసిన అప్పు బాకీలు తీర్చలేని పరిస్థితుల్లో ఉండి పై నెంబర్ ఐపి లో ఇన్సాల్వెంటు పర్సన్ గా డిక్లేర్ చేయమని పై నెంబర్ ఐపి దాఖలు చేసి ఉన్నారు. సదరు ఈ ఐపి లో చూపబడిన రెస్పాండెంట్ కాక ఇంకా ఎవారికైనా పిటీషనర్ డబ్బు బాకీ ఉన్న యెడల ఈ పేపర్ నోటీసు ద్వారా పై కోర్టు వారి ఎదుట ది.3-05-2024 న ఉదయం 10:30 కు పై కోర్టు వారి ఎదుట హాజరుకాబడి వారికి గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
ఇట్లు.
శ్రీ మేదరమెట్ల నాగేశ్వరరావు బి.ఎ., బి.ఎల్., అడ్వకేట్,
R/o H.No 12-7-3/A, ప్రకాష్ నగర్, నరసరావుపేట పట్టణం మరియు మండలం.
పల్నాడు జిల్లా 522601.
సెల్ నెంబర్ : 9949067505

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. నెం. 726/2023
బిట్వీన్ :
Golla Prameela .... వాది
ఎదిరి
Mayandi Raja .... ప్రతివాది
To,
Mayandi Raja, S/o Murugan, Ambedkar Hostel Road, Near Viswa Bharathi School, Chinaravuru Thota, Chinaravuru, Tenali.
పై నెంబరు దావాలో మీకు శ్రీ కోర్టు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసినదిగా పై కోర్టువారు ఆర్డరు వేస్తూ ది. 13-5-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా : 13-5-2024
కె.శ్రీనివాసమూర్తి,
వాది తరఫు అడ్వకేట్,
తెనాలి. సెల్ : 9866248099

BEFORE THE HON'BLE FAMILY COURT JUDGE CUM XIV ADDL. DISTRICT JUDGE, AT VIJAYAWADA
F.C.O.P. No. 275/2023
బిట్వీన్ :
కడియం @ కొమ్ము నాగమణి ..... పిటీషనర్
అండ్
కడియం కోటేశ్వరరావు .... రెస్పాండెంటు
రెస్పాండెంటు అడ్రస్ :
కడియం కోటేశ్వరరావు, తండ్రి : రాయప్ప, వృత్తి : కూలి, డోర్ నెం. 11-5-40, రేవేంద్రపాడు చెక్‌పోస్టు దగ్గర, పెదవడ్లపూడి గ్రామం, మంగళగిరి మండలం, గుంటూరుజిల్లా.
పైన తెలిపిన F.C.O.P.లో రెస్పాండెంటు అయివున్నారు. పైన తెలిపిన దావా కోర్టుద్వారా మీకు సమన్లు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కనుక శ్రీ కోర్టువారు పత్రికాముఖంగా తెలియజేయమని ఆర్డరు వేసియున్నారు. అందుచేత ది. 2-5-2024న ఉదయం 10-30 గం.లకు మీరు కానీ, లేక మీ తరఫు న్యాయవాది గారి ద్వారా గానీ హాజరు కావలెను. లేనియెడల మీకు పరోక్షంగా శ్రీ కోర్టువారు తీర్మానించెదరని తెలియజేయుచున్నాము.
ఇట్లు
కడియం @ కొమ్ము నాగమణి
సెల్ : 80083 09926

మద్యం అమ్ముతున్న వ్యక్తికి రిమాండ్

ప్రజాశక్తి - దుగ్గిరాల

అక్రమంగా అధిక ధరలకు మద్యం అమ్ముతున్న వ్యక్తిని గురువారం పోలీసులు అదుపులో తీసుకొని కోర్టు హాజరు పరచారు. జడ్జ్ అతనిని రిమాండ్‌నకు పంపించినట్లు ఎస్ఐ బి బ్రహ్మయ్య తెలిపారు. చిలువూరు గ్రామానికి చెందిన జాకీర్ హుస్సేన్ గతంలో కూడా మద్యం అమ్ముతూ పట్టుబడి ఉన్నాడు. గురువారం అతని వద్ద నుండి 46 క్వార్టర్ బాటిల్స్‌ను స్వాధనం చేసుకుని కోర్టుకు హాజరు పరిచారు. తెనాలి జైలు మరమ్మతులో ఉన్నందున రేపల్లె జైలుకు తరలించారు.

7 ఎకరాల్లో గడ్డివాములు దగ్ధం

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని కొండ్రముట్ల గ్రామంలో ఏడు ఎకరాల వరిగడ్డి వాములు దగ్ధమయ్యాయి. గడ్డివాముల సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు పనికిరాని చెత్తకు నిప్పంటించ డంతో అది క్రమేణా వ్యాపించి గడ్డి వాములు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ప్రమాదంలో గ్రామానికి చెందిన పుబ్బగిరి శ్రీనివాసరెడ్డికు చెందిన మూడు ఎకరాలు, కొనతం పిచ్చిరెడ్డికి చెందిన 2.5 ఎకరాలు, నలబోలు సాగర్ కు చెందిన ఒకటి 1.5 ఎకరాలు వరిగడ్డి కాలి బూడిదయ్యింది. చేకూరి చంద్రశేఖర్ చెందిన పొలానికి వినియోగించే లింకు పైపులు మంటల్లో కాలిపోయాయి. సుమారు రూ 1.20లక్షల ఆస్తి నష్టం జరిగినట్టు బాధితులు తెలిపారు. అగ్నిమాపక శాఖ సిబ్బంది మంటలను ఆర్పి వేశారు.

నామినేషన్ల దాఖిలు సమాప్తం

ప్రజలు ఆదమరిచిస్తే రాష్ట్రం రౌడీల పాలు : జీవీ ఆంజనేయులు

వైసిపిని వీడి టిడిపిలో చేరిన వారికి ఆహ్వానం

ప్రజాశక్తి - వినుకొండ

ఎన్నికల్లో ప్రజలు ఏమాత్రం ఆదమరిచినా, జగన్ దొంగ నాటకాలు నమ్మినా రాష్ట్రం రౌడీల పాలవుతుందని ఎన్‌డిఎ కూటమి తరుపున వినుకొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి జీవీ ఆంజనేయులు అన్నారు. వినుకొండ పట్టణం, బొల్లాపల్లి, నూజండ్ల మండలాల నుంచి పలు కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరగా వారిని పట్టణంలోని టిడిపి కార్యాలయం, విఠంరాజుపల్లి వద్ద జీవీ ఆంజనేయులు అతిథి గృహం వద్ద పార్టీలోకి ఆహ్వానించారు. బొల్లాపల్లి మండలం మేకలదిన్నె తండా నుంచి 10 కుటుంబాలు, వినుకొండ 2వ వార్డు సీతయ్య నగర్‌కు చెందిన 5 కుటుంబాలు, నూజండ్ల మండలం తిమ్మాపురం నుంచి 15 కుటుంబాలు, బొల్లాపల్లి మండల కనుములచెరువు నుంచి 5 కుటుంబాలు టిడిపిలో చేరగా వారికి ఆంజనేయులుతోపాటు ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు ఆహ్వానం పలికారు. జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత కూడా పల్నాడు ప్రాంతంలో చెలరేగుతున్న హింసే వైసిపి రౌడీ రాజ్యానికి నిదర్శనమన్నారు. కొడుతున్నా, చంపుతున్నా, కాళ్లు చేతులు విరగ్గొడుతున్నా పోలీసులు చోద్యం చూస్తుంటే ఇక ప్రజల ధన,మాన, ప్రాణాలకు భరోసానిచ్చేదెవరని ప్రశ్నించారు. ఓటుహక్కుతో ఈ దుర్మార్గపు ప్రభుత్వాన్ని సాగనంపడం ఒక్కటే ప్రజలముందున్న మార్గమన్నారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నాగశ్రీను రాయల్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

కొత్తగణేశునిపాడులో యరపతినేని శ్రీనివాసరావు ఎన్నికల ప్రచారం ప్రారంభం

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టిడిని అధికారంలోకి రావాలని ఎన్‌డిఎ కూటమి తరుపున గురజాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. మాచవరం మండలం కొత్త గణేశునిపాడులోని శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవాలయాన్ని గురువారం సందర్శించిన ఆయన తన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. దేవాలయం నుండి పిల్లుట్ల రోడ్డులోని గంగమ్మ గుడి వరకు ప్రదర్శన చేశారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, తనతోపాటు నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలుని గెలిపించాలని కోరారు. గతంలో రెండు దఫాలు ఎన్నికల ప్రచారాన్ని కొత్త గణేశునిపాడు గ్రామం నుండి ప్రారంభించి ఎన్నికల్లో విజయం సాధించానని, ఈసారి కూడా ఎన్నికల ప్రచారాన్ని ఇక్కడ నుండి మొదలు పెడుతున్నానని, తనకు విజయం లభిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు జంగా వెంకట కోటయ్య, యరపతినేని రమేష్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్, టౌన్

నామినేషన్ల చివరిరోజనైన గురువారం సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి నలుగురు నామినేషన్లు వేశారు. వైసిపి అభ్యర్థిగా అంబటి రాంబాబు నామినేషన్ దాఖలు చేయగా స్వంతత్ర అభ్యర్థులుగా పి.రమేష్, గడం రాంబాబు, ఎ.హనుమంతరావు నామినేషన్లను రిటర్నింగ్ అధికారి వి.మురళీకృష్ణకు అందించారు. అంబటి రాంబాబు వెంట గుంటూరు మిర్చి యార్డు చైర్మన్ ఎన్.రాజనారాయణ, మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ ఆర్.పురుషోత్తమరావు ఉన్నారు.

అనంతరం మీడియాతో రాంబాబు మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులు, వారి అభిమానం చూస్తుంటే జగనన్న ప్రభుత్వాన్నే మళ్లీ కోరుకుంటున్నారని అన్నారు. జగన్ మోహన్‌రెడ్డి చెప్పినట్లుగానే తమ పార్టీకి 151 సీట్లు వస్తాయన్నారు. తనకు గత ఎన్నికల్లో లభించిన మెజార్టీకి ఒక్క ఓటు తగ్గినా నైతికంగా తాను ఓటమిని అంగీకరించినట్లేనని మరోసారి చెప్పారు. గత అయిదేళ్లు ఈ నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధికి ఈ ఎన్నికలు ఒక రిఫరెండంగా భావిస్తానన్నారు.

22 మంది నామినేషన్లు

సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి 22 మంది అభ్యర్థులు 38 నామినేషన్లు దాఖలు చేశారు. ఈ నెల 18 నుండి 25 వరకు అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరించారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు తోపాటు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు వేశారు. 13 మంది ఇండిపెండెంట్ అభ్యర్థులు నామినేషన్లు వేశారు. వైసిపి అబ్యర్థిగా అంబటి రాంబాబు, టిడిపి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చంద్రపాల్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి రంగిశెట్టి నాగేశ్వరరావు, జాతీయ జనసేన పార్టీ అభ్యర్థి గోదా వెంకట రమణ, జై భీమ్‌రావ్ భారత్ పార్టీ అభ్యర్థిగా జొన్నలగడ్డ విజయ్ కుమార్, బహుజన సమాజ్ వాదీ పార్టీ అభ్యర్థిగా పేరిపోగు నవీన్‌బాబు, జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థిగా షేక్ దరియావలి, ఆంధ్ర రాష్ట్ర సమితి అభ్యర్థిగా కూరపాటి డేవిడ్‌రాజు నామినేషన్లు దాఖలు చేశారు. బొర్రా వెంకట అప్పారావు, షేక్ దరియావలీ, యోండూరి ఉమేష్ చంద్ర చౌదరి, సూలం రాజ్యలక్ష్మి, మేకల వేణుమాధవ్‌రెడ్డి, కందుకూరు జక్రీయా, పాడి మణికంఠ, ఎల్.రవికుమార్, మేకల సుబ్బారావు, తోట వెంకటేశ్వరరావు, ఎ.హనుమంతరావు, గడ్డం రాంబాబు, పి.రమేష్ నామినేషన్లు దాఖలు చేశారు. వీటిని శుక్రవారం పరిశీలిస్తామని రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణ తెలిపారు.

వినుకొండలో 24 మంది నామినేషన్

ప్రజాశక్తి - వినుకొండ

వినుకొండ అసెంబ్లీ నియోజకవర్గానికి 24 మంది నామినేషన్లు దాఖలు చేశారు. వైసిపి అభ్యర్థిగా బొల్లా బ్రహ్మనాయుడు, ఎన్‌డిఎ కూటమి తరుపున టిడిపి అభ్యర్థిగా జీవి ఆంజనేయులు, ఇండియా బ్లాక్ తరపున కాంగ్రెస్ అభ్యర్థులుగా చెన్నా శ్రీనివాసరావు, జల్లా ప్రసాద్ నామినేషన్ వేశారు. ఇప్పటివరకు మొత్తం 24 మంది నామినేషన్లు దాఖలు చేసినట్లు ఆర్వో సుబ్బారావు తెలిపారు. ఆల్ పీపుల్స్ పార్టీ నుండి యమల శ్రీనివాసరావు, బహుజన సమాజ్ పార్టీ నుండి మసిపోగు ఏసేపు, స్వతంత్ర అభ్యర్థులుగా దాట్ల అంజిరెడ్డి, వచ్చు వెంకట రవికుమార్, నరాలశెట్టి శ్రీనివాసరావు, బొల్లా వీరాంజనేయులు, జెడ్డా శ్రీనివాసరావు, మొలక సీతారాం, వారణాసి రామకోటమ్మ, కూచిపూడి విజయ కుమారి, ఉస్తేలా చిన్న కాశయ్య, షేక్ బాజీలు నామినేషన్ వేశారు. జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ నుండి కూకుట్లపల్లి ప్రసాద్, జై భారత్ నేషనల్ పార్టీ నుండి చిరంజీవి నాయక్, జాతీయ జనసేన పార్టీ నుండి తిరుకోవులూరి అనిల్ కుమార్, లిపరేషన్ కాంగ్రెస్ పార్టీ నుండి వలపర్ల రమేష్, పిరమిడ్ పార్టీ నుండి గడ్డం రమణ, టిడిపి నుండి గోనుగుంట్ల లీలావతి, హరీష్‌బాబు, వైసిపి నుండి బొల్లా గిరిబాబులు నామినేషన్లు వేశారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ర్యాలీ

ఇండియా బ్లాక్ తరుపున కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చెసిన చెన్నా శ్రీనివాసరావు తొలుత స్థానిక కారంపూడి రోడ్డులోని పార్టీ కార్యాలయం నుండి నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ కార్యాలయంలో ఆర్‌ఓ వరదా సుబ్బారావుకు నామినేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసిపి, టిడిపిలో ఏ పార్టీకి ఓటేసినా మతతత్వ పార్టీ అయిన బిజెపికి వేసినట్టేనని, ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి కాంగ్రెస్‌కు ఓటేయాలని కోరారు. దేశం మతకలహాలు లేకుండా ప్రశాంతంగా ఉండాలంటే బిజెపిని ఓడించాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె.హనుమంతరెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎ.రత్తయ్య, సిహెచ్.మణికంఠ పాల్గొన్నారు.

పెదకూరపాడు లో 51 నామినేషన్లు

ప్రజాశక్తి పెదకూరపాడు

పెదకూరపాడు అసెంబ్లీ నియోజకవర్గానికి 51 నామినేషన్‌లో దాఖలైనట్లు రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీరాములు తెలిపారు. ప్రధాన పార్టీలు ఒక్కొక్కరు నాలుగు సెట్ల నామినేషన్ దాఖలు చేశారు. వారి కుటుంబ సభ్యులు కూడా నాలుగు సెట్ల నామినేషన్ వేశారు. ఇండిపెండెంట్‌లు కూడా అధిక సంఖ్యలో దాఖలు చేశారు.



అభివృద్ధికి అవకాశం కల్పించాలని పెదకూరపాడు నియోజకవర్గ ఎన్‌టిఎ కూటమి తరుపున టిడిపి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ కోరారు. గురువారం అమరావతి నుండి ర్యాలీగా బయలుదేరి పెదకూరపాడు ఆర్‌ఓ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు ర్యాలీలో పాల్గొన్నాయి. ఆయన మాట్లాడుతూ రాజధాని అమరావతి అభివద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీకి అవకాశం కల్పించాలన్నారు. ఈ నామినేషన్ ర్యాలీలో పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్, శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్, వంగవీటి రాధా, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మాచర్లలో 40 నామినేషన్లు

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల అసెంబ్లీ స్థానానికి గురువారం 15 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి, పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. ఇప్పటి వరకు 24 మంది నుండి 40 సెట్ల నామినేషన్లు అందినట్లు చెప్పారు. వీటిపై శుక్రవారం ఉదయం 11 గంటలకు పరిశీలన ఉంటుందన్నారు. ఉపసంహరణకు ఈ నెల 29 వరకు సమయం ఉంటుందన్నారు. నామినేషన్ల సందర్భంగా వైసిపి, టిడిపి పార్టీలు నిబంధనలు ఉల్లంఘించాయని, డిజెలు పెట్టడం, పెద్ద జెండాలు వాడటం, టపాసులు కాల్చటం లాంటివి చేసినందున కేసులు నమోదు చేశామని తెలిపారు. రూ.29.47 లక్షల విలువైన మద్యం, నగదు, ఇతరాలను సీజ్ చేసినట్లు తెలిపారు. హోమ్ ఓటింగ్ కోసం 162 ఆర్జీలు అందాయని, తమ ప్రత్యేక సిబ్బంది వారి ఇళ్ల వద్దకు పోలింగ్ ఏజెంట్లతో కలిసి వెళ్లి ఓటు వేసేందుకు అవకాశం ఇస్తామని అన్నారు. 114 మంది సర్వీసు ఓటర్లు దరఖాస్తు చేసుకున్నారని, వారికి ఆన్‌లైన్ ద్వారా ఈనెల 30వ తేదిలోపు ఓటు పంపిస్తామన్నారు. 542 మంది పిఓ, ఎపిఓలు, 858 మంది ఓపిఎస్‌లు, ఎంఐఓలు 74 మంది ఇతర సిబ్బందికి బిఎల్‌ఓలు 299 మంది, డ్రైవర్లు, వీడియో గ్రాఫర్ల తదితర మొత్తం 2 వేల మందికి ఫారమ్-12 ఇస్తామని, వీరందరికి జడ్‌పి బాలికల పాఠశాలలో వచ్చేనెల 5, 6, 7 తేదీల్లో ఓటు హక్కు కల్పిస్తామని ఆర్‌ఓ వివరించారు.

వాహనాల తనిఖీ

ప్రజాశక్తి - రెంటచింతల

ఎన్నికల నేపథ్యంలో మండలంలోని పాల్వాయి జంక్షన్లో ఫ్లయింగ్ స్క్వాడ్ ఆఫీసర్ కె.పాపయ్య ఆధ్వర్యంలో గురువారం వాహనాల తనిఖీ చేపట్టారు. పాపయ్య మాట్లాడుతూ రూ.50 వేలకు మించి నగదును తరలించడం నిషేధమన్నారు. చీరలు, బంగారు ముక్కుపుడకలు, వెండి వస్తువులు, ఇతర గృహోపకరణాలు పంచడం నేరమన్నారు. ఓటర్లను నేరుగా ప్రలోభాలకు గురిచేయాలని చూస్తే ఐపిసి 171-ఇ ప్రకారం కేసు నమోదు చేస్తామని చెప్పారు.

మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి

ప్రజాశక్తి - కారంపూడి

గతంలో ఇచ్చిన హామీలు నూరు శాతం అమలు చేశానని, మళ్లీ గెలిపిస్తే నియోజకవర్గన్ని మరింత అభివృద్ధి చేస్తానని వైసిపి మాచర్ల ఎమ్మెల్యే అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని చినకొదమగుండ్ల, ఇనుపరాజుపల్లి, భట్టువారిపల్లి, గాదెవారిపల్లి గ్రామాల్లో గురువారం ఆయన రోడ్ షో నిర్వహించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించామని, అవి కొనసాగాలంటే వైసిపిన మళ్లీ గెలిపించాలన్నారు. బీసీలకు సముచిత స్థానం కల్పించిన ఘటన సిఎం జగన్‌కు దక్కుతుందన్నారు. నరసరావుపేట పార్లమెంట్ చరిత్రలో తొలిగా బీసీ యాదవ సామాజిక తరగతికి చెందిన అనిల్ కుమార్ యాదవ్‌కు ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇచ్చారని, తామిద్దర్నీ గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకుల, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని ఒప్పిచర్ల పొట్టిశ్రీరాములు కాలనీకి చెందిన 25 వడ్డెర సామజిక తరగతికి చెందిన కుటుంబాలు గురువారం టిడిపిని వైసిపిలో చేరాయి. వీరిని ఎమ్మెల్యే అభ్యర్థి రామకృష్ణారెడ్డి వైసిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మోడీ హఠావో... దేశ్ బచావో

ఉండవల్లిలో ఇండియా వేదిక అభ్యర్థులకు హారతులతో స్వాగతం

ప్రజాశక్తి-తాడేపల్లి

ఉండవల్లిలో గురువారం ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం మంగళగిరి నియోజకవర్గ అభ్యర్థి జొన్నా శివశంకరరావు, గుంటూరు పార్లమెంట్ సిపిఐ అభ్యర్థి జంగాల అజయకుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. ప్రజలకు ముఖులిత హస్తాలతో నమస్కరిస్తూ అభ్యర్థులు ఇరువురూ ముందుకు సాగారు. ప్రజల నుంచి కూడా అదే విధమైన స్పందన లభించింది. గతంలో 20 సంవత్సరాలు ఉండవల్లి సర్పంచ్‌గా పని చేసి ఉండటంతో ప్రతిచోటా ఆయనను అభిమానించే కుటుంబాలు ముందుకు వచ్చి ఆశీర్వదించారు. హారతులు పట్టారు. పూలమాలలు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. దారి పొడవునా వామపక్ష అభ్యర్థులపై పూల వర్షం కురిపిస్తూ ప్రచారాన్ని ఉత్సాహపరిచారు. ప్రజానాట్యమండలి కళాకారులు తమ డప్పుల దరువులతో హెూరెత్తించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై గేయాలు ఆలపించారు. ఆయా చోట్ల కళారూపాలకు స్పందన వ్యక్తమైంది. ముందుగా గ్రామంలోని ఆంజనేయస్వామి గుడి వద్ద నుంచి ప్రచారం ప్రారంభమైంది. సిపిఎం సీనియర్ నాయకులు కాట్రగడ్డ శివరామకృష్ణయ్య, ఈమని రామారావు జెండా ఊపి ప్రచారాన్ని ప్రారంభించారు. ఎండలు అధికంగా ఉండటంతో ఉదయం ఎనిమిది గంటలపై ప్రచారం ప్రారంభమైంది. అభ్యర్థులు ఇరువురికీ మంగళ హారతులు పడుతూ గెలుపు సాధించాలని ఆశీర్వదించారు. గ్రామంలో వాడవాడలా ప్రచారం నిర్వహించిన అనంతరం దళితవాడలో ప్రచారం మరింత ఉత్సాహంగా సాగింది. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడ నుంచి దళితవాడలోని ప్రధాన వీధుల్లో సాగిన ప్రచారం ఎర్రజెండా రెపరెపలతో హోరెత్తించింది.

ఈ సందర్భంగా ఉండవల్లిలో మీడియా సమావేశంలో మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థి జొన్నా శివశంకరరావు, గుంటూరు ఎంపి అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ మోడీ హఠావో దేశ్ బచావో అనే పిలుపు ఊరూవాడా మారుమోగాలని పిలుపునిచ్చారు. ఈ దేశం సమైక్యంగా ఉండాలంటే బిజెపిని గద్దె దించడం తప్ప మరో మార్గం లేదని చెప్పారు. ఇటీవల రాజస్థాన్‌లో జరిగిన బహిరంగ సభలో మోడీ చేసిన విద్వేష ప్రసంగం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ముస్లిం, మైనార్టీలు హిందు మహిళల మెడలోని బంగారాన్ని కూడా లాక్కెళ్లిపోతారని రాజ్యాంగ వ్యతిరేక వ్యాఖ్యలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదటి దశ పోలింగ్ పూర్తి అయిన తరువాత ఓటింగ్ సరళిని బట్టి ఇండియా వేదికకు ఓటర్లు మగ్గు చూపడంతో ప్రధాన మంత్రి మతిభ్రమించి మాట్లాడుతున్నారని విమర్శించారు. ఉత్తరాదా రాష్ట్రాల్లో ఈసారి ఎన్‌డిఎకు ఎదురుగాలి వీస్తుందని బిజెపి నాయకులు అసహనంతో ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇండియా వేదిక రాష్ట్రంలో 175 అసెంబ్లీ స్థానాలతో పాటు 25 పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేస్తుందని చెప్పారు. వామపక్షాలతో పా టు కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీ తదితర 42 పార్టీల మద్దతు ఉందని చెప్పారు. తనకు ఓటు వేసి అసెంబ్లీకి పంపిస్తే నియోజకవర్గంలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని చెప్పారు. జగన్ ప్రభుత్వం సర్‌ఛార్జీల పేరుతో ఇబ్బడిముబ్బడిగా విద్యుత్ ఛార్జీలు పెంచిందన్నారు. కార్పొరేషన్‌లో పన్నుల భారం కూడా గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజలపై మోపారని విమర్శించారు. వైసిపి, టిడిపి, జనసేనకు ఓట్లు వేస్తే బిజెపికి వేసినట్లేనని చెప్పారు. నిత్యం ప్రజల మధ్య ఉండే వామపక్ష అభ్యర్తులను గెలిపించడం ద్వారా మంచి సంప్రదాయానికి నాంది పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు, రాజధాని డివిజన్ కమిటీ కార్యదర్శి ఎం.రవి, తాడేపల్లి రూరల్, పట్టణ కార్యదర్శులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి, బూరుగ వెంకటేశ్వర్లు, కె.ఈశ్వరరెడ్డి, బుర్రముక్కు శివారెడ్డి, ఆర్‌వి నరసింహారావు, జి.రవి, ఎం.భాగ్యరాజు, జొన్నా రామలింగేశ్వరరావు, టి.బక్కిరెడ్డి, గడ్డం కృష్ణ, వి.కోటేశ్వరరావు, కె.ఆంజనేయులు, కె.శేషయ్య, ఒ.శాంతి, బి.వెంకటేశ్వరరావు, ఒ.శ్రీనివాసరావు, ఒ.రమేష్, సిపిఐ నాయకులు చిన్నతిరుపతయ్య, జాన్‌బాబు, కంచర్ల కాశయ్య, డాంగే, టి.వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు ఆర్.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థులకు హారతులిస్తున్న మహిళలు

పజాశక్తి - మంగళగిరి :మంగళగిరి అసెంబ్లీ నియోజవర్గానికి ఇండియా వేదిక తరపున సిపిఎం అభ్యర్థిగా జొన్న శివశంకరరావును, గుంటూరు ఎంపీ సిపిఐ తరపున పోటీ చేస్తున్న జంగాల అజయ్ కుమార్ ను గెలిపించాలని కోరుతూ గురువారం పాత మంగళగిరిలో సిపిఎం ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థులను గెలిపించాలని ఓట్లను అభ్యర్థించారు. పేద ప్రజల సమస్యలు పరిష్కారం కావాలంటే ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు పి బాలకృష్ణ, సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి వై కమలాకర్, సిపిఎం నాయకులు సికా కోటేశ్వరరావు, కాసిం, ఆది నికల్సన్, యశ్వంత్, నిఖిత పాల్గొన్నారు.

వామపక్షాలను గెలిపించండి

సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

మత విద్వేషాలు రెచ్చగొడుతూ, మత ఉన్మాదాన్ని రేపుతున్న బిజెపిని ఓడించాలని, వామపక్ష అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. గురువారం ఎం టి ఎం సీ పరిధిలోని వడ్డేశ్వరం జాతీయ రహదారి వద్ద ఉన్న కేబీ భవన్ లో సిపిఎం తాడేపల్లి మండలం విస్తృత సమావేశం నాయకులు నల్లపు కిషోర్ బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాశం రామారావు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం విలువలు లేని దిగజారుడు రాజకీయం చేస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో కులాల మధ్య, మతాల మధ్య గొడవలు పెట్టేందుకు నరేంద్ర మోడీ ప్రసంగాలు చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్రంలో అధికారంలో ఉన్న ఈ పది సంవత్సరాల కాలంలో మతపరమైన దాడులు జరిగాయన్నారు. లౌకిక భారతదేశంలో ముస్లిం మైనార్టీలు, క్రిస్టియన్లు, దళితుల పైన దాడులు పెరుగుతున్నప్పటికీ , మణిపూర్ గుజరాత్ వంటి రాష్ట్రాలలో మత విద్వేషాలు రెచ్చగొట్టడమే కాక, దేశం వెలిగిపోతుంది అని మోడీ భీరాలు పలుకుతున్నారని ఆయన విమర్శించారు. అ ఒకవైపున పేదలను లక్షాధికారులు చేస్తానని చెప్పి, ఆదాని, అంబానీ లకు దేశ సంపదను అప్పనంగా దోచి పెట్టారని ఆయన విమర్శించారు. ఆంధ్ర రాష్ట్రానికి రాష్ట్ర విభజన అనంతరం ప్రత్యేక హెూదా ఇస్తానని, రాజధాని నిర్మాణానికి నిధులు ఇవ్వకుండా మొండి చేయి చూపించారని ఆయన విమర్శించారు. రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిన మోసకారి నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వానికి రాష్ట్రంలోని తెలుగుదేశం, జనసేన, వైసిపి పార్టీలు పొత్తు, తొత్తులుగా మారారని ఆయన అన్నారు. దేశానికి పేను ప్రమాదంగా మారిన బిజెపి పార్టీని దాని కూటమి పార్టీలైన తెలుగుదేశం, జనసేన వైసిపి పార్టీలను రానున్న ఎన్నికలలో చిత్తు,చిత్తుగా ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. నేడు దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిజెపి విధానాలను వ్యతిరేకిస్తూ, వామపక్ష పార్టీలు, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు ఇండియా బ్లాక్ కూటమిగా ఏర్పడ్డాయని ఆయన అన్నారు. దేశాన్ని మతోన్మాద శక్తుల నుండి రక్షించుకునేందుకు రానున్న ఎన్నికలలో ఇండియా కూటమి పార్టీలైన సిపిఎం, సిపిఐ అభ్యర్థులను ఓట్లు వేసి, గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి కృష్ణయ్య, సిపిఎం పలనాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ గోపాల్ రావు, సిపిఎం నాయకురాలు వంకాయలపాటి శివ నాగరాణి, సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి, సిపిఎం తాడేపల్లి మండల నాయకులు కాజా వెంకటేశ్వరరావు, బొప్పన గోపాల్ రావు, పల్లె కష్ణ, కంచర్ల సాంబశివరావు, ఎన్.వి రాజ్, రాజ్ కుమార్, బత్తుల సంసోను, ఎస్.కె గన్, ఆరుమళ్ళ నాగిరెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పాశం రామారావు

ప్రజాశక్తి - మంగళగిరి : కొండ ప్రాంతంలో, గండాలయ్య పేటలో ఎన్నో సంవత్సరాలుగా ఇల్లు వేసుకుని నివసిస్తున్న పేదలకు ఇళ్ల పట్టాల సమస్య పరిష్కారం కావాలంటే రానున్న ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చంగయ్య అన్నారు . గురువారం మంగళగిరి పట్టణంలోని 3,4 వార్డుల్లో మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఇండియా బ్లాక్ వేదిక తరపున పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి జొన్న శివశంకర్, గుంటూరు పార్లమెంటు కు సిపిఐ తరపున పోటీ చేస్తున్న జంగాల అజయ్ కుమార్ లను గెలిపించాలని కోరుతూ ఇంటింటికి తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో సిపిఎం పట్నాయకులు ఎస్ గణేష్, నవీన్, నికల్సన్, పవన్, ఖాసిం, యశ్వంత్, పవన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ

ఇండియా వేదిక అభ్యర్థుల విజయం ఖాయం

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు

ప్రజాశక్తి - మంగళగిరి

దేశ వ్యాప్తంగా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా బ్లాక్ వేదిక విజయం ఖాయమని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరావు అన్నారు. గురువారం మంగళగిరి సీపీఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ వ్యాప్తంగా బిజెపికి ఎదురుగాలి వీస్తుందని, ప్రధాని మోడీ నిరంకుశంగా వ్యవహరిస్తూ దేశ ప్రజలను మతాలవారీగా శీల్చడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా కేంద్రంలో ఇండియా బ్లాక్ వేదిక ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ విధానాలు మొత్తం బిజెపి కేంద్రంలో ప్రభుత్వం పెట్టిన విధానాలను బలపరుస్తూ రాష్ట్రంలో ప్రజలపై భారాలు మోపుతుందని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం నిరం కుశంగా పరిపాలన చేస్తుందని విమర్శించారు. వైసీపీ మేనిఫెస్టో ఐదు సంవత్సరాలలో అమలు చేయలేదని విమర్శించారు. మద్యపానాన్ని నిషేధిస్తానని చెప్పి, నిషేధించలేదని అన్నారు. టిడిపి బిజెపితో స్నేహం చేయడం వలన రాష్ట్రంలో టిడిపి కూటమిని ఓడించాలని పిలుపునిచ్చారు. మంగళగిరి అసెంబ్లీకి సిపిఎం తరపున పోటీ చేస్తున్న జొన్న శివశంకరరావును, గుంటూరు పార్లమెంటుకు సిపిఐ తరపున పోటీ చేస్తున్న జంగాల అజయ్ కుమార్ లను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, నియోజవర్గ నాయకులు జాలాది జాన్ బాబు, వై వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా సుశీల్‌రాజా నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి - తాడికొండ

ఇండియా వేదిక బలపరచిన కాంగ్రెస్ పార్టీ తాడికొండ నియోజకవర్గ అభ్యర్థి మంచాల సుశీల్ రాజా గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన సిపిఎం, సిపిఐ నాయకులతో కలసి మీడియాతో మాట్లాడారు. రాజధాని అమరావతి నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ తన సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకుంటామన్నారు. పోలవరం ప్రాజెక్టు ,ఉత్తరాంధ్ర అభివద్ధి ,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో గురించి వివరించారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చింతల భాస్కరరావు సిపిఐ నాయకులు ముప్పాళ్ళ శివశంకర్ రావు, గుర్రంకొండ సత్యానందం ,రేపూడి శ్రీనివాసరావు ,బండి సాంబయ్య ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కొరబండి బాబురావు, కే గోపాలకృష్ణ ,షేక్ షరీఫ్, జయరావు ,రఫీ ,బాజీ ,కిరణ్ కుమార్, మహమ్మద్ పాల్గొన్నారు.

సమస్యాత్మక గ్రామాలకు ఐజి, ఎస్పీ

ప్రజాశక్తి - రెంటచింతల

రెంటాల ఎందుకు సమస్యాత్మక గ్రామంగా మారింది, పోలింగ్ శాతం ఎంత, గత ఎన్నికల సందర్భంగా ఏమైనా ఘర్షణలు జరిగాయా, ఓటర్ల మనోభావం ఎలా ఉంటుంది తదితర అంశాలపై పోలీసు అధికారులను గుంటూరు రేంజి సర్వశ్రేష్ట త్రిపారి ప్రశ్నించారు. గ్రామాన్ని ఆయన గురువారం సందర్శించారు. ఐజి అడిగిన అంశాలపై ఎస్ఐ కెవి నారాయణరెడ్డి సమాధానమిస్తూ గ్రామంలో పోలింగ్ శాతం అధికంగా ఉంటుందని, ఘర్షణలైతే లేవని అన్నారు. గ్రామంలో 239, 240, 241,242 పోలింగ్ కేంద్రాలను ఐజి పరిశీలించి వెబ్ కాస్టింగ్ పనితీరుపై తనిఖీ చేశారు. ఓటర్లుకు పూర్తిగా మనోధైర్యం కల్పించాల్సిన బాధ్యత పోలీసులదేనని చెప్పారు. అనంతరం మంచికల్లు గ్రామానికి పోలింగ్ కేంద్రాల పరిశీనలతోపాటు వెళ్లి స్థానికులతో మాట్లాడారు. డీఎస్పీ పల్లపురాజు ఉన్నారు.

పల్నాడులో 557 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు : ఎస్పీ బిందుమాధవ్

ప్రజాశక్తి - బెల్లంకొండ,ఈపూరు

ప్రజలు తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని రకాల ఏర్పాట్లు చేశామని పల్నాడు జిల్లా ఎస్పీ బిందుమాధవ్ చెప్పారు. గొడవలు పడి కుటుంబాలు ఛిన్నాభిన్నం చేసుకోవద్దని ప్రజలకు సూచించారు. బెల్లంకొండ మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన నాగిరెడ్డిపాలెం, పాపాయపాలెం, ఎమ్మాజీగూడెం, మన్నెసుల్తాన్‌పాలెం, ఈపూరు మండలం ఇనిమెళ్ల గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఎస్పీ గురువారం సందర్శించి అక్కడ భద్రతా ఏర్పాట్లపై పోలీసులు, అధికారులతో చర్చించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి గతంలో జరిగిన వివిధ సంఘటనల గురించి తెలుసుకున్నారు. ఓటువిలువను గుర్తించి స్వేచ్ఛగా ఓటేయాలని సూచించారు. ఎన్నికల నియమావళి గురించి వివరించి నియామావళిని ఎవరైనా, ఎక్కడైనా ఉల్లంఘిస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. ఇనిమెళ్లలో రాజకీయ గొడవలు జరిగి ఇద్దరు గాయపడిన నేపథ్యంలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఎన్నికల కేసులు కుటుంబాలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తాయన్నారు. చదువుకున్న వారు ఉద్యోగాలతో పాటు భవిష్యత్తులను కోల్పోతారని హెచ్చరించారు. గ్రామాన్ని సీసీ కెమెరాల నిఘాలో ఉంచామని, ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం బొమ్మరాజుపల్లి, అంగలూరు, బొగ్గరం గ్రామాల్లోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈపూరు పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో సుమారు 150 గ్రామాలలో 557 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, వాటిలో 129 అత్యంత సమస్యాత్మక, 21 ఫ్యాక్షన్ సంబంధించిన కేంద్రాలని వివరించారు. ఇప్పటికే 12 వేల మందిపై బైండోవర్ చేశామన్నారు. ఎస్పీ వెంట ఎస్‌డిపిఒ సత్తెనపల్లి గురునాథబాబు, నరసరావుపేట డీఎస్పీ విఎస్ఎన్ వర్మ, సిఐటియు సిఐ, యు.సుధాకర్, మంగారావు, ఎస్ఐలు రాజేష్, మహమ్మద్ ఫిరోజ్‌ఉన్నారు.

ఈపూరు మండలం ఇనిమెళ్లలో పరిశీలిస్తున్న ఎస్పీ

వైసిపి మేనిఫెస్టో కోసం జనం ఎదురు చూపులు : శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి - నరసరావుపేట

నరసరావుపేట చరిత్రలో ఎప్పుడూ లేనంతగా తమ నామినేషన్ కార్యక్రమం జరిగిందని, హాజరైన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలని నరసరావుపేట వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ మేరకు స్థానిక వైసిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో వైసిపి గెలుపు ఖాయమని, గతంలో మాదిరిగానే పల్నాడు జిల్లాలో ఏడు నియోజకవర్గాల్లోనూ గెలుస్తామని చెప్పారు. విశ్వసనీయ మేనిఫెస్టో అంటే వైసిపి మేనిఫెస్టో మాత్రమేనని, అందుకు జనం వైసిపి మేనిఫెస్టో కోసంఎదురు చూస్తున్నారని అన్నారు. నిందలు మాత్రమే వేయగల అరవింద్‌బాబు ఏం అభివృద్ధి చేస్తారని ఎద్దేవ చేశారు. బి.ఫాం కోసం శ్రీకాకుళం దాకా వెళ్లారని, సానుభూతి రాజకీయాలు చేయటానికి పూనుకున్నారని విమర్శించారు.

మాట్లాడుతున్న ధారునాయక్

'గిరిజనులను మోసం చేసిన వైసిపి'

ప్రజాశక్తి - విజయపురిసౌత్

నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కూతవేటు దూరంలో ఉన్నా గిరిజన తండా వాసులకు తాగడానికి చుక్క నీరు లేదని టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు దారు నాయక్ అన్నారు. మాచర్ల మండలం చింతలతండాలో ఆయన గురువారం పర్యటించారు. గ్రామస్తులతో ఆయన మాట్లాడుతూ గిరిజనులను వైసిపి ప్రభుత్వం మోసం చేసిందని, వచ్చే ఎన్నికల్లో ఓటు ద్వారా జగన్మోహన్‌రెడ్డికి బుద్ధి చెప్పాలని అన్నారు. మాచర్లలో జూలకంటి బ్రహ్మారెడ్డిని గెలిపించుకుని గిరిజన తండాలను అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. కార్యక్రమంలో హనుమంత్ నాయక్, బి.వెంకటేశ్వర్లు నాయక్, జి.నాయక్, ఎస్.జబ్బార్ నాయక్, శంకర్ నాయక్, స్వామి నాయక్, ఎం.శ్రీనివాస్, రాజ్ కుమార్, కె.బాబురావు, రమావత్ చందన్, అంగోత్ మంత్రు, హేమా, హరినాయక్ పాల్గొన్నారు.

నరసరావుపేట పార్లమెంట్ టిడిపి ఎన్నికల కో-ఆర్డినేటర్‌గా జంగా కృష్ణమూర్తి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి ఎన్నికల కో-ఆర్డినేటర్‌గా ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తిని నియమిస్తూ టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో రెండుసార్లు గురజాల ఎమ్మెల్యేగా జంగా కృష్ణమూర్తి ఎన్నికయ్యారు. వైసిపి బిసి విభాగం అధ్యక్షునిగా, ఎమ్మెల్సీగా, ప్రభుత్వ విప్‌గా పని చేశారు. తాజా ఎన్నికల్లో గురజాల అసెంబ్లీ సీటు తనకు దక్కని కారణంగా వైసిపితో విభేదించి కొద్దిరోజుల కిందట టిడిపిలో చేరారు. తన నియామకం సందర్భంగా కృష్ణమూర్తి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. సామాజిక న్యాయం అంటూనే తనకు వైసిపి తీవ్రంగా ద్రోహం చేసిందని, వైసిపి విధానాలు నచ్చక టిడిపిలో చేరానని పేర్కొన్నారు. నరసరావుపేట పార్లమెంట్ స్థానంతో పాటు జిల్లాలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో టిడిపి జెండా ఎగురవేయడం ఖాయమని జంగా కృష్ణమూర్తి పేర్కొన్నారు.

పారిశ్రామిక ప్రాంతమైనా దశాబ్దాల కలగానే రైల్వేలైను

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పారిశ్రామిక కేంద్రంగా విరాజిల్లుతున్న చిలకలూరిపేటలో రైల్వేలైను ఏర్పాటు ఈ ప్రాంత ప్రజలకు ఇంకా కలగానే ఉందని రైల్వే లైన్ సాధన సమితి కన్వీనర్ షేక్ సుభాని అన్నారు. స్థానిక ఎన్ఆర్‌టి సెంటర్లోని సిపిఐ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల కిందటే నాటి చిలకలూరిపేట ఎమ్మెల్యేగా ఉన్న సోమేపల్లి సాంబయ్య నాటి గుంటూరు ఎంపీ ఆచార్య ఎన్జీ రంగా దృష్టికి రైల్వే ఆవశ్యకత తీసుకెళ్లారని, అనంతరం ఇద్దరూ ఆనాటి రైల్వేమంత్రి ఘనిఖలాన్ చౌదరికి విన్నవించారని చెప్పారు. కాటో (కాటన్, టుబాకో) సిటీగా పేరున్న చిలకలూరిపేట ప్రాంతం పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిందని, స్థానిక పరిశ్రమల నుంచి ఇతరా రాష్ట్రాలకు ఎగుమతులు, దిగుమతులు నిత్యం కొనసాగుతుంటాయని చెప్పారు. ఇక్కడ నుంచి గుంటూరు, చీరాల, ఒంగోలుకు వెళ్లి ఆక్కడ నుంచి రైలు మార్గాన సరుకులను రవాణా చేస్తుంటారని, సరకు రవాణాతో పాటు ఈ ప్రాంతంలో రైల్వేలైను ఏర్పడితే పలు ప్రాంతాలకు చేరేందుకు ఈ ప్రాంతవాసులకు వ్యయప్రయాసలు తగ్గే ఆవకాశం ఉందని వివరించారు. గ్రానైట్ పరిశ్రమల నుంచి ఎగుమతులు, దిగుమతులయ్యే ఆవకాశం ఉంటుందన్నారు. స్థానికంగా ఉన్న మిల్లులు, గ్రానైట్ పరిశ్రమలు తమ సరుకులను దూరప్రాంతాలకు రవాణా చేయడానికి ఏటా సుమారు రూ.100 కోట్లు వెచ్చిస్తున్నారని తెలిపారు. స్థానికంగా ఉన్న పలు పరిశ్రమల్లో వేలాది మంది కార్మికులు ఇతరా రాష్ట్రాలకు చెందినవారేనని, వారి ప్రయాణ సౌకర్యానికి రైల్వేలైను ఎంతో ఆవసరం ఉందని, పర్యాటక రంగం ఆభివృద్ధి చెందుతున్న దస్త్యా కొండవీడు వంటి చారిత్రక ప్రదేశాలకు ఇతర రాష్ట్రాలకు చెందిన వారు ప్రయాణం సౌకర్యంగా ఉంటుందని అన్నారు. దీనినై ప్రభుత్వాలు దృష్టిపెట్టాలని కోరారు. కార్యక్రమంలో కె.వెంకటేశ్వర్లు, ఎలిక శ్రీనివాసరావు, ఎ.పురుషోత్తం, ఎడవల్లి రామారావు, టి.జీవరత్నం, నన్నే, నానా, బి.జాను పాల్గొన్నారు

పిన్నెల్లి సోదరులు ఇచ్చిన పట్టాలపై విచారణ చేస్తాం

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలోని పిడబ్ల్యూడి కాలనీ 7, 30, 31 వార్డుల్లో ఎన్‌డిఎ కూటమి తరుపున మాచర్ల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి గురువారం ఎన్నికల ప్రచారం చేశారు. కాలనీలో పిన్నెల్లి సోదరులు అక్రమంగా ఇచ్చిన ఇళ్ల పట్టాలపై విచారణ జరుపుతామని, అర్హులకు పట్టాలిచ్చి కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పారు. తనతోపాటు ఎంపీ అభ్యర్థి శ్రీకృష్ణదేవరాయలను గెలిపించాలని కోరారు. కూటమి అధికారంలోకి వస్తే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేస్తామని, విద్యుత్ చార్జీలును పెంచబోమని అనాట్నరు. సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంచారు. నాయకులు కె.దుర్గారావు, బి.శ్రీనివాసరావు, వై.మల్లికార్జునరావు, పి.అనంత శ్రీనివాసరావు, వై కేశవరెడ్డి, అడవి రాముడు, కొమ్ము సంతోష్‌కుమార్, లెనిల్‌బాబు పాల్గొన్నారు.

గుర్తించకుంటే అన్ని శరీర భాగాలకూ మలేరియా

ప్రజాశక్తి - క్రోసూరు

పారిశుధ్యలోపం వల్ల దోమలు వ్యాపించి మలేరియాకు కారణమవుతుందని, క్రోసురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి బాల అంకమ్మ బాయ్ అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా క్రోసూరులో గురువారం ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ మలేరియా వ్యాధి తీవ్రమైన చలి జ్వరం, వణుకుతో మొదలవుతుందని, సకాలంలో గుర్తించి చికిత్స తీసుకోకపోతే చివరికి మెదడుకు ఇతర శరీర అవయాలకు సోకుతుందని చెప్పారు. ఆరోగ్య విస్తరణాధికారి శిఖా శాంసన్ మాట్లాడుతూ మలేరియా లక్షణాలు కనిపించిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా సమీపంలోని ఆరోగ్య, ఆశా కార్యకర్తలను సంప్రదించాలన్నారు 'మెరుగైన ప్రపంచం కోసం మలేరియాపై పోరాటాన్ని వేగవంతం చేద్దాం' అనేది ఏడాది నినాదమని చెప్పారు. దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. డాక్టర్ సిరి చందన మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో పాత టైర్లు, కొబ్బరి చిప్పలు పగిలిన సీసాలు, ప్లాస్టిక్ కవర్లు, వాడిన టీ డిస్పోజల్ కప్పులు, ఇతర నీటి నిల్వలు గల చిన్న పాత్రలో నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలని చెప్పారు. వారానికి ఒకసారి నీటి పాత్రలను శుభ్రపరిచి నీటిని నింపాలన్నారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాంబశివరావు, మలేరియా సబ్ యూనిట్ అధికారి షేక్ బేగ్, ఆరోగ్య పర్యవేక్షకులు శివుడు, అమర జ్యోతి, ప్రభావతి పాల్గొన్నారు.



ప్రజాశక్తి - చిలకలూరిపేట

స్థానిక పురుషోత్తట్నంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మలేరియా సబ్ యూనిట్ అధికారి ఆర్‌సిహెచ్. నారాయణ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. దోమల వ్యాప్తికి పుట్టినిల్లయిన నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని చెప్పారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలని, దోమలు కుట్టకుండా వేపాకు పొగ లేదా లిక్విడ్ వాడాలని, దోమతెరలు వినియోగించాలని చెప్పారు. కార్యక్రమంలో సూపర్వైజర్ చలమారెడ్డి, శివయ్య, జిలాని, కోటేశ్వరరావు, సయ్యద్ పీర్, డాక్టర్ సంయుక్త రాణి, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని తాకట్టు పెట్టిన పార్టీలకు చరమగీతం పాడాలి

కాజ గ్రామాభివృద్ధిలో సిపిఎం పాత్ర కీలకం : చెన్నం పాపారావు వర్ధంతి సభలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

కేంద్రంలోని బిజెపి అరెస్టుల బూచిని చూపి ఇతర పార్టీలను తన గుప్పిట్లో పెట్టుకోవడం జరుగుతుందని, అరెస్టులకు భయపడి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడితే అటువంటి పార్టీలకు ఈ ఎన్నికలలో చమర గీతం పాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు పిలుపునిచ్చారు. మండలంలోని కాజా గ్రామంలో మాజీ సర్పంచ్ చెన్నం పాపారావు వర్ధంతి సభను అప్పికట్ల ప్రకాశరావు అధ్యక్షతన నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ కాజా గ్రామాభివృద్ధిలో సిపిఎం సర్పంచుల పాత్ర కీలకంగా ఉందన్నారు. అటువంటి వారిలో చెన్నం పాపారావు ఒకరని తెలిపారు. ఆయన స్ఫూర్తి తో రాబోయే ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరూ ప్రయత్నం చేయాలని కోరారు. నేడు కేంద్రం లోని బిజెపి ఈడి నీ అడ్డం పెట్టుకొని వారికి వ్యతిరేకంగా ఉన్నటువంటి వారందరినీ అరెస్ట్ లు చేయడం జరుగుతుందన్నారు. బిజెపి నీ ఎవరు వ్యతిరేకిస్తుంటే వారిని ముఖ్య మంత్రులను సైతం అరెస్ట్ చేసి జైళ్లలో పెడు

మాట్లాడుతున్న పాశం రామారావు

తున్నారనీ ప్రజాస్వామ్యంలో ఇది తగునా అని ప్రశ్నించారు. రాష్ట్రం లోని టిడిపి, వైసిపి లు ప్రత్యక్షం గా, పరోక్షం గా బిజెపి వంత పాడుతున్నాయనీ.. ప్రమాదకరమైన బీజేపీ నీ గమనించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల బాండ్ల కొనుగోలు కుంభ కోణం భారత దేశంలో అతి పెద్దదనీ , మరి అతి ఎక్కువ బాండ్ల కలిగిన బిజెపి నేతలను ఎందుకు జైళ్లలో పెట్టడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని నాశనం చేసింది మొట్ట మొదటిది బిజెపి, అటువంటి పార్టీకి రాష్ట్ర పార్టీలు మద్దతు ఎందుకు అని ప్రశ్నించారు. మత ఘర్షణలకు పాల్పడుతున్న బిజెపి సిఎఎని రుద్దాలనీ చూస్తుందన్నారు. దేశం నష్ట పోతుంటే ప్రాంతీయ పార్టీల కు పట్టక పోవడం సిగ్గు చేటన్నారు. విశాఖ ఉక్కును అదానీకి అప్పనంగా అప్పగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనీ దాని మీద మాట్లాడనీ పార్టీలు నేడు ఓట్లను అడిగేందుకు ప్రజల వద్దకు వస్తూ ప్రజలను మభ్యపెడుతున్నాయన్నారు. కేరళ, తమిళనాడు, ఢిల్లీ పలు రాష్ట్రాల సిఎంలు ధైర్యంగా ఎదొర్కొంటుంటే రాష్ట్ర ప్రధాన పార్టీలు మాత్రం బిజెపికి దాసోహం కావడం సిగ్గు చేటన్నారు. గ్రామంలో పార్టీ నిర్మాణానికి, తద్వారా పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. తొలుత పాపారావు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అడుసుమల్లి మారుతి ప్రసాద్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి. కోటేశ్వరి, కుమార స్వామి, నాగేశ్వరరావు, గాదే రామారావు, ఈ దా రాజశేఖర్ రెడ్డి, పాలేటి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

12 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు

పొన్నూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి లక్ష్మి కుమారి

ప్రజాశక్తి -పొన్నూరు : పొన్నూరు అసెంబ్లీ నియోజక వర్గంలో గురువారం వివిధ రాజకీయ పార్టీలకు చెందిన 12 మంది అభ్యర్థులు 13 సెట్లతో నామినేషన్లు దాఖలు చేశారని పొన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ రిటర్నింగ్ అధికారి లక్ష్మీకుమారి విలేకరులకు తెలిపారు. అంబటి మురళీకృష్ణ (వైసిపి), శ్రీనివాస రావు సిద్ధినేని (వైసిపి), అక్కిదాసు జోసెఫ్ (రిఫార్మర్స్ పార్టీ ఆఫ్ ఇండియా)2 సెట్లు, దాఖలు చేశారని ఆమె తెలిపారు. సాంబశివ రావు మొద్దు (జై భీమ్రావు భారత్ పార్టీ), గోన రాబర్ట్(తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ), కూరపాటి మాణిక్యరావు (విద్యుతలే చిరుతగల్ కచ్చి), ఆరాదాల బ్రహ్మయ్య (నేషనల్ నవ క్రాంతి పార్టీ), దిలీప్ కుమార్ అన్దే(ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ), గాలంకి జాన్ సామ్యూల్ (ఇండియన్ లేబర్ పార్టీ), తరుపున నామినేషన్లు దాఖలు చేశారు. ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ (టిడిపి), ధూళిపాళ్ల జ్యోతిర్మయి (టిడిపి), ఆదాల లక్ష్మయ్య (ఇండిపెండెంట్)లుగా నామినేషన్లు వేశారని లక్ష్మి కుమారి తెలియజేశారు.

విజయ హెల్త్ కేర్ వితరణ

ప్రజాశక్తి - మంగళగిరి : విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ ఫౌండర్ కాగితాల స్వాతి మంగళగిరి కుప్పరావు కాలనీలో పిల్లలు లేక వృద్ధాప్యం వల్ల నిస్సహాయ స్థితిలో ఉన్న వృద్ధులకు విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నెలకు సరిపడా నిత్యవసర సరుకులు గురువారం పంపిణీ చేశారు. తినడానికి తిండి లేక ఎవరైతే ఇబ్బందులు పడతారో వారికి తప్పకుండా విజయా హెల్త్ కేర్ ట్రస్ట్ అండ గా ఉంటుందని ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎప్పుడూ చేస్తూనే ఉంటామని స్వాతి తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ మెంబర్స్ బొడ్డేటి రమేష్, కాటూరి శ్యామ్, కాగితాల కరుణ పాల్గొన్నారు.

కొత్తూరులో అమరావతి రైతుల ప్రచారం

ప్రజాశక్తి-తాడేపల్లి : రాష్ట్ర రాజధానిగా అమరావతి ఉండాలని గురువారం సాయంత్రం తాడేపల్లి కొత్తూరు సెంటర్,ే గటు సెంటర్, బోసు బొమ్మ సెంటర్లో అమరావతి జేఏసీ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికి అమరావతి రైతులు, మహిళలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎవరైతే అమరావతి రాజధాని నిలుపుతారో వారిని ఎన్నుకోవాలని కోరారు. ఈ సందర్భంగా అమరావతి రైతులు, మహిళలు మాట్లాడుతూ అమరావతి రాష్ట్ర రాజధానిగా ఉండాలంటే సరైన నాయకుడైన చంద్రబాబుని గెలిపించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో రైతులు కళ్లం రాజశేఖర్రెడ్డి, కట్ట రాజేంద్ర, ఆకుల ఉమామహేశ్వరరావు, దొంతిరెడ్డి సాంబిరెడ్డి, మేకా శ్రీధర్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

2030 నాటికి మలేరియా శాశ్వత నిర్మూలనే లక్ష్యం

ప్రజాశక్తి-తెనాలి

పట్టణంలో ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. స్థానిక మలేరియా సబ్ యూనిట్ కార్యాలయం నుంచి ఏర్పాటు చేసిన ర్యాలీని మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 సంవత్సరానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిన 'ప్రపంచ వ్యాప్తంగా సమానత్వం కోసం మలేరియా వ్యతిరేక పోరాటాన్ని ఉధృతం చేద్దాం' నినాదంతో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 2030 నాటికి మలేరియా శాశ్వత నిర్మూలనే లక్ష్యమన్నారు. సహాయ మలేరియా అధికారి సిహెచ్ ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ 2008 నుంచి మలేరియా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ర్యాలీలో ఇంటింటికి కరపత్రాలను పంచుతూ, మలేరియా లక్షణాలను వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఆరోగ్యాధికారిణి డాక్టర్ కె.హెలెన్ నిర్మల, డాక్టర్ బీబిజాన్, ఆరోగ్య సిబ్బంది ఎ.బాలచంద్రమౌళి, ఎస్.ఉమాకాంత్, డిపిఎంఓ శ్యామ్, వినోతర్, రవికుమార్, బి.మల్లేశ్వరరావు, పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి గణపతి నగర్లోని ఇందిరానగర్ యూపీహెచ్సీలో గురువారం హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష మలేరియాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మలేరియా దోమ కాటు వలన వచ్చే వివిధ వ్యాధుల ప్రధానమైనది ప్రమాదకరమైనది మలేరియా అని తెలిపారు. మలేరియా సోకకుండా ప్రతి ఒక్కరు నీరు నిల్వ ఉండకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యాధి లక్షణాలు కనబడిన వెంటనే సమీపంలోని హెల్త్ సెంటర్లో ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ జయలక్ష్మి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్స్, హెల్త్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల : మలేరియా బారిన పడకుండా ప్రతి ఒక్కరు వ్యక్తిగత పారిశుధ్యంతోపాటు పరిసరాల పరిశుభ్రతను కూడా పాటించాలని స్థానిక పిహెచ్సి వైద్యాధికారి ఇజాస్ అబ్దుల్ రహమాన్ అన్నారు. ప్రపంచ

ర్యాలీ ప్రారంభిస్తున్న కమిషనర్ శేషన్న

మలేరియా నివారణ కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ అనూష

దుగ్గరాలలో ర్యాలీ

మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం మండల కేంద్రం దుగ్గిరాలలో మలేరియా నివారణ ర్యాలీని నిర్వహించారు. దోమల వల్ల వ్యాపించే మలేరియా నుండి రక్షణ పొందటానికి దోమల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా, మురుగునీరు నిలువ లేకుండా చూడాలని నిద్రించే సమయంలో దోమతెరలు ఉపయోగించాలని రసాయనిక ఉత్పత్తులు ఉపయోగించ వద్దని సలహానిచ్చారు. కార్యక్రమంలో సిబ్బంది వి పున్నారెడ్డి జి ఎస్ ఎల్ జానమ్మ కుమారి ఎండి కాజా జి శ్రీనివాసరావు ఎస్ శ్రీనివాసరావు నటరాజ్ ఏఎన్ఎం లు పాల్గొన్నారు.

కో-ఆపరేటీవ్ సొసైటీ బ్యాంక్ 4వ శాఖ ప్రారంభం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని గౌతమబుద్ధారోడ్డు ఉపోదయ మార్కెట్ ఎదుట నంది వెలుగు కో - ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ 4వ శాఖ కార్యాలయం ప్రారంభోత్సవ గురువారం జరిగింది. ముఖ్య అతిధిగా పాల్గొన్న బాష్యం విద్యా సంస్థల చైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూ సులభంగా రుణాలు ఇవ్వటం సొసైటీ బ్యాంక్ ప్రత్యేకత అన్నారు. రాజధాని ప్రాంతంలో రైతులు, వ్యాపారులకు మెరుగైన సేవలను సొసైటీ అందిస్తుందని అన్నారు. నంది వెలుగు కో - ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ సంస్థ చైర్మన్ తోట లక్ష్మీ కోటేశ్వరరావు మాట్లాడుతూ విజయవాడ, గుంటూరు, నందివెలుగులో

బ్యాక్ 4వ శాఖను ప్రారంభిస్తున్న బాష్యం రామకృష్ణ

మూడు శాఖలు ఉండగా, 4వ శాఖ మంగళగిరిలో ప్రారంభించామన్నారు. సామాన్యడికి అందుబాటులో ఉండి నందివెలుగు కోపరేట్ బ్యాంకు 2020లో ప్రారంభం కాగా, నేటికి 80 కోట్లు బుక్ వాల్యూ తో ఉందన్నారు. బ్యాంక్ డిపాజిట్ చేసిన వారికి ఆధిక వడ్డీ లభిస్తుందన్నారు. రైతులు, చిన్న వ్యాపారులు సులభంగా రుణ సౌకర్యం ఉంటుందని అవకాశాన్ని మంగళగిరి పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లక్ష్మీ కోటేశ్వరరావు కోరారు. కార్యక్రమంలో జాతీయ పంచాయతీ పరిషత్ జాతీయ కార్యదర్శి జాస్తి వీరాంజనేయులు పట్టణ ప్రముఖులు పోతినేని శ్రీనివాసరావు, నన్నపనేని నాగేశ్వరావు, సంకా బాలాజీ గుప్తా, డాక్టర్ బాలవెంకటరావు, డాక్టర్ గిరిజా, దామర్ల నరసింహం, ఇసునూరి అనిల్ చక్రవర్తి, పితాళ్ల మస్తాన్ రావు, తోట సాంబశివరావు పాల్గొన్నారు.

132 కెవి అదనపు లైను ఏర్పాటు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి, రేపల్లె మధ్య పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు నేడు, రేపు స్వల్ప అంతరాయం ఏర్పడుతుందని ఎపిసిపిడిసిఎల్ ఆపరేషన్ డివిజన్ తెనాలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వివి చిరంజీవి గురువారం ప్రకటన విడుదల చేశారు. తెనాలి నుంచి రేపల్లె కు వెళ్ళు 132 కెవి విద్యుత్ లైన్లతోపాటు అదనపు కొత్త లైను (డబుల్ సర్క్యూట్) ఏర్పాటుచేస్తున్నట్లు ఈఈ తెలిపారు. వినియోగదారులు విద్యుత్ శాఖతో సహకరించాలని కోరారు.

మంగళగిరిలో 77 నామినేషన్‌లు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి అసెంబ్లీ నియోజవర్గానికి ఈనెల 18వ తేదీ నుండి 25వ తేదీ వరకు 77 నామినేషన్లు దాఖలైనట్లుగా నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ జి రాజకుమారి తెలిపారు. 44 మంది అభ్యర్థులు 77 నామినేషన్ దాఖలు చేసినట్లుగా తెలిపారు. అందులో ప్రధానంగా ఎన్డీఏ తరపున టిడిపి అభ్యర్థిగా నారా లోకేష్, వైఎస్ఆర్ సీపీ అభ్యర్థిగా మురుగుడు లావణ్య, ఇండియా బ్లాక్ వేదిక తరపున సిపిఎం అభ్యర్థిగా జొన్న శివశంకరరావు, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ తరపున షేక్ జలీల్, ఆంధ్ర రాష్ట్ర సమితి తరపున జంజనం కోటేశ్వరరావు, బీసీవై తరపున బి రామచంద్ర యాదవ్, జై భీమ్ రామ్ భారత్ పార్టీ తరపున జడ శ్రావణ్ కుమార్, ఇంకా ఇండిపెండెంట్ లు నామినేషన్ దాఖలు చేశారు.

రత్నాకర్ దర్శకత్వంలో మరో నూతన చిత్రం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

స్థానిక చినరావూరుకు చెందిన దర్శకుడు కనపర్తి రత్నాకర్ దర్శకత్వం వహిస్తున్న, శ్రీ కృష్ణ ఆర్ట్స్ పతాకంపై నిర్మిస్తున్న చిత్రం తెనాలి పరిసరప్రాంతాల్లో షూటింగ్ జరుకుంటుంది. ఈ చిత్రం గురువారం తొలి షెడ్యూల్ పూర్తి చేసుకుంది. విద్య, విజ్ఞానం, పురోగతి అనే అంశాలు ప్రధాన కథాంశంతో సినిమా ఆసక్తిగా ఉండబోతుందని దర్శకుడు రత్నాకర్ అన్నారు. వచ్చే జులై, ఆగస్టు నెలలో మరో రెండు షెడ్యూల్స్ పూర్తి చేసుకుని, నవంబరు నెలలో సినిమా విడుదలకు సన్నాహాలు జరుగుతున్నట్లు రత్నాకర్ చెప్పారు.సూపర్ హిట్ సినిమా కేజీఫ్ ఫేమ్ చైల్డ్ సూపర్ స్టార్ లిటిల్ భాను, మాస్టర్ పుష్కర్ లు చిత్రంలో ప్రధాన పాత్రలు పోషిస్తున్నారని తెలిపారు.

కంతేరులో సుచరిత ప్రచారం

ప్రజాశక్తి - తాడికొండ

వైసిపి తాడికొండ నియోజకవర్గం అభ్యర్థి మేకతోటి సుచరిత గురువారం కంతేరు గ్రామంలో ప్రచారాన్ని కొనసాగించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీ, గౌడ, ముదిరాజ్, ముస్లిం కాలనీలో పర్యటించారు. ఇంటింటికి తిరిగి ఓటర్లను అభ్యర్థించారు .అంబేద్కర్ ,జగజీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివద్ధి ,సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఇదే ప్రభుత్వం మళ్లీ రావాలి అని అన్నారు. సర్పంచ్ బెజ్జం మహేష్ ,బెజ్జం నరేష్ ,వైసీపీ నాయకులు బి .వెంకటేశ్వర రెడ్డి ,తాళ్ల శివ నాగరాజు ,రెడ్డి త్రివేణి , బెజ్జం సాయి ప్రసాద్ ,టి .అశోక్ రెడ్డి, హరికష్ణ రెడ్డి ,సదానంద రెడ్డి ,కర్రి రవిపాల్ ,కే విశ్వేశ్వరరావు ,వలపర్ల కల్పన ,మాదాసు రత్న కుమారి, పాల్గొన్నారు.

నులకపేటలో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి-తాడేపల్లి : వైసిపి మంగళగిరి అభ్యర్థి మురుగుడు లావణ్య విజయాన్ని కాంక్షిస్తూ తాడేపల్లి పట్టణంలోని నులకపేటలో 13వ వార్డు మాజీ కౌన్సిలర్ మహమ్మద్ గోరేబాబు ఆధ్వర్యంలో గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి పట్టణ అధ్యక్షులు బి.వేణుగోపాలస్వామిరెడ్డి జగనన్న ఆశయాలను ప్రజలకు వివరించారు. వైసిపి ప్రభుత్వం అమలు చేసిన పథకాలను తెలియజేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. నాయకులు సుభాని, మస్తాన్, షఫీ రవణబాబు పాల్గొన్నారు.

జెఇఇ మెయిన్స్‌లో మంగళగిరి విద్యార్థికి 3789 ర్యాంకు

ప్రజాశక్తి మంగళగిరి

దేశ వ్యాప్తంగా బుధవారం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో మంగళగిరి విద్యార్థి నిఖిల్ 3789 ర్యాంకు సాధించారు. పట్టణ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నటువంటి ఏమినేని రామకృష్ణ కుమారుడు ఏమినేని నికీల్ రాజ్. జాతీయ స్థాయిలో తన కుమారుడు నిఖిల్ ర్యాంకు సాధించడం ఆనందంగా ఉందని కానిస్టేబుల్ రామకృష్ణ మీడియాకు తెలిపారు. పట్టణంలోని పలువురు నిఖిల్‌కు అతని తండ్రి కానిస్టేబుల్‌నకు అభినందనలు తెలిపారు.

విద్యార్థులను అభినందిస్తున్న డాక్టర్ వీరనారాయణరావు

జెఇఇలో సత్తా చాటిన వివేకా విద్యార్థులు

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక వివేక విద్యాసంస్థల విద్యార్థులు జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో సత్తా చాటారు. కళాశాల్లో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను ఆ సంస్థల డైరెక్టర్ డాక్టర్ రావిపాటి వీర నారాయణరావు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం 24మంది విద్యార్జులు జెఇఇ మెయిన్స్‌కు క్వాలిఫై కాగా వారిలో ఐదుగురు 90శాతంపైగా మార్కులు పొంది అత్యంత ప్రతిష్టాతమ్మకమైన నిట్‌లో ఇంజనీరింగ్ ప్రవేశాలకు అర్హత పొందారు. వారిలో భార్గవ 99.4 శాతం, బి.నాగపూజిత 95.3, జయత్రి 93.2, జాహ్నవి 92, యశశ్రీ 90 శాతం మార్కులు సాధించారన్నారు. విద్యాసంస్థల్లో జేఇఇ మెయిన్స్‌తో పాటు పదోతరగతిలో 592, ఇంటర్‌లో 990 మార్కులు సాధించారని గుర్తు చేశారు. విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు డాక్టర్ కె.రామరాజు, జి.వెంకటరత్నం, ప్రన్సిపల్ జ్యోతి, కెవి బ్రహ్మర్షి, సిఈవోలు ఉదయ్ కిరణ్, వెంకట్రామ్, ఐఐటి డీన్ ఎన్.శ్రీనివాస్, బాబురావు, అనురాధ, మురళి, రాంబాబు పాల్గొన్నారు.

రిషితకు ఎమ్మెల్సీ లక్ష్మణరావు అభినందనలు

పది ఫలితాల్లో రాష్ట్రంలో నాలుగవ ర్యాంకు

ప్రజాశక్తి అచ్చంపేట

2023-24పదవ తరగతి పరీక్షలలో600 లకు 595 మార్కులతో జిల్లాలో రెండవ స్థానం, రాష్ట్రంలో నాలుగో స్థానంలో నిలిచిన విద్యార్థిని రిషితకి ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు గురువారం శాలువాతో సత్కరించారు. రిషిత తల్లిదండ్రులు గోవిందరాజులు, తల్లి శ్రీలక్ష్మి టీచర్లుగా పనిచేస్తున్నారు. ఈ క్రమంలో వారు ఎమ్మెల్సీ లక్ష్మణరావును గుంటూరులో మర్యాద పూర్వకంగా కలిశారు. అచ్చంపేట మండలం చెరుకుంపాలెం గ్రామానికి చెందిన రిషిత మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిందని అభినందించారు. రానున్న రోజుల్లో సివిల్స్ సాధించాలని రిషిత చెప్పడంతో ఆమెకు సలహాలు సూచనలు లక్ష్మణ్ రావు ఇచ్చారు. బాలికకు కొన్ని పుస్తకాలను బహూకరించారు.

రిషతను అభినందిస్తున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

డిఐజిని కలిసిన పల్నాడు ఎస్‌పి బిందుమాధవ్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సార్వత్రిక ఎన్నికలు- 2024 దృష్ట్యా పల్నాడు జిల్లాకు ఎన్నికల పోలీసు పరిశీలకులుగా నియమితులయ్యారు. గురువారం పల్నాడు జిల్లాకు వచ్చిన డిఐజి డాక్టర్ అజిత్ సింగ్ ను నరసరావు పేట పట్టణం లోని మునిసిపల్ అతిథి గృహంలో పల్నాడు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేశారు. జిల్లాలో ఎన్నికల నేపథ్యంలో ఎటువంటి వివాదాలు జరక్కుండా పోలీసు శాఖ పరంగా చేపట్టాల్సిన చర్యలు గురించి చర్చించారు.

ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సిబ్బందితో మాట్లాడుతున్న సర్వేశ్వరుడు నరేంద్ర

సార్వత్రిక ఎన్నికలు-2024 నిర్వహణలో భాగంగా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు పెదకూరపాడు, సత్తెనపల్లి, గురజాల, మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గాలకు జనరల్ అబ్జర్వర్ గా నియమితులైన బూరె సర్వేశ్వరుడు నరేంద్ర గురువారం జిల్లా ఎన్నికల అధికారి శివ శంకర్ లోతేటిని మర్యాద పూర్వకంగా కలెక్టరేట్ లోని ఛాంబర్ లో కలిశారు. కమాండ్ కంట్రోల్ రూమ్‌ను పరిశీలించి తగు సూచన సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఎన్నికల సంబంధించి సమస్యల నివారణకు ప్రతిరోజు ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు 91546 90367 నెంబర్‌లో అందుబాటులో ఉంటానని ఆ సమయంలో ఎవరైనా ఫోన్ చేసి సమస్యలను తన దృష్టికి తీసుకురావచని ఆయన తెలిపారు. ఆయా సమస్యలు పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని సర్వేశ్వరుడు నరేంద్ర తెలిపారు.

జేఈఈ మెయిన్స్‌లో విజ్ఞాన్ విజయపరంపర

ప్రజాశక్తి-గుంటూరు

జేఈఈ మెయిన్ పరీక్షా ఫలితాల్లో అఖిల భారతస్థాయిలో విజ్ఞాన్ విద్యార్థులు విజయపరంపర మోగించారని విజ్ఞాన్ విద్యాసంస్థల సమన్వయకర్త గుదిమెళ్ల శ్రీకూర్మనాథ్ తెలిపారు. వడ్లమూడిలోని విజ్ఞాన్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వడ్లమూడి విజ్ఞాన్ జూనియర్ కళాశాల, గుంటూరులోని మహిళా కళాశాల ప్రిన్సిపల్స్ జె.మోహన్‌రావు, వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మావద్ద ఐఐటీ మెయిన్స్ కోచింగ్ తీసుకున్న విద్యార్థులలో 50 శాతం మంది విద్యార్థులు 90 శాతం పర్సంటైల్ సాధించారు. ఇందులో ఐ.హనీత్ 99.67, ఎం.స్నేహ 99.46, బి.యోగవిజయకుమార్ 99.30, ఏ.రోహన్ 98.69, కే.లీలావతి 98.30, వీ.అభిరామ్ 96.87, కే.శివనాగరాజు 96.47, టీ.సంజయ్‌తేజ 96.41, పీ.గౌతమ్ 96.03, ఎమ్. వివేక్‌పూజిత్ కుమార్ 95.72, కే.కారుణ్య 94.95, జీడీవీజీ పుల్లారెడ్డి 93.78, ఎం.నాగ సాయి ప్రకాష్ 93.06, సీహెచ్.వెంకటఉదయ్ ఆదిత్య 93.45, ఏ.థాఫిల్ 93.55, సీ.రేవంత్ 93.45, పీ.అమర్ లోకేష్ 93.48, ఎల్‌పీజీ సాయి 92.24, బీ.సాయిరామ్‌రెడ్డి 92.16, వై.నాగ వీరకార్తికేయ 90.96, కే.తరున్‌గుప్త 90.49, బీ.హేమంత్ 90.21లు ఉత్తమ పర్సంటైల్‌తో రాణించారని వెల్లడించారు.95 శాతం పర్సంటైల్‌పైన 10 మంది, 90 పర్సంటైల్‌కుపైగా 22 మంది విద్యార్థులు సాధించారని పేర్కొన్నారు. ఆయా విద్యార్థులను విజ్ఞాన్స్ అధినేత డాక్టర్ లావు రత్తయ్య, గుంటూరు మహిళల జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ జే.మోహన్‌రావు, వై.వెంకటేశ్వరరావు తదితరులు అభినందించారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుతో కూర్మనాదం తదితరులు

శ్రీచైతన్య విద్యార్థుల విజయం

ప్రజాశక్తి-గుంటూరు

జెఈఈ మెయిన్స్ ఫలితాల్లో శ్రీచైతన్య గుంటూరు జోన్ విద్యార్థులు పలు ఉత్తమ ర్యాంకులు సాదించారని అకడమిక్ డైరెక్టర్ బొప్పన సుష్మ తెలిపారు. ఎస్.భార్గవ సాయిరాజ్ 36వ ర్యాంకు, కె.సుమంత్‌రెడ్డి 70వ ర్యాంకు, పి.పవన్‌కుమార్ 131వ ర్యాంకు, కె.లోకేష్ 157వ ర్యాంకు, షేక్.రియాజ్ 166వ ర్యాంకు, ఎస్.వెంకట అశ్విత్ 340వ ర్యాంకు, కె.రమణ గోపాల్ 394వ ర్యాంకు, పి.జ్యోతిక 410వ ర్యాంకు, కె.తేజ వర్ధన్ 629వ ర్యాంకు, వి.స్నేహప్రియా 683వ ర్యాంకు, పి.మణికంఠ 793వ ర్యాంకు, పి.సుషితరెడ్డి 924వ ర్యాంకులతోపాటు వెయ్యిలోపు 12 మంది, రెండువేలలోపు 35 మంది, ఐదువేలలోపు 72వ ర్యాంకు, పదివేలలోపు 153 మంది సాధించారన్నారు. ఈ సందర్భంగా బొప్పన సుష్మ, ఎజిఎం దుర్గాప్రసాద్, డీన్ కిషోర్‌కుమార్, చంద్రశేఖర్, క్రిష్ణ అసోసియేట్ డీన్ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులతో దుర్గాప్రసాద్ తదితరులు

కెఎల్‌పి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక జెకెసి కాలేజి రోడ్డులోని డాక్టర్ కెఎల్‌పి పబ్లిక్ స్కూల్ సిబిఎస్ఈలో 12వ తరగతి విద్యార్థి పి.నాగశ్రీషా జెఈఈ మెయిన్స్ పరీక్షల్లో 96.41 పర్సంటైల్ ఉత్తీర్ణతను సాధించినట్లు పాఠశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ తెలిపారు. తమ పాఠశాల జెఈఈ, నీట్, ఎపి ఎంసెట్, ఇతర విశ్వవిద్యాలయాల ప్రవేశ పరీక్షలకు శిక్షణ ఇస్తూ, విద్యార్థుల ఉన్నతికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ వై.రథినీచౌదరి నాగశ్రీషాను అభినందించారు.

నాగశ్రీషాను అభినందిస్తున్న కృష్ణప్రసాద్ తదితరులు

నారాయణ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

జెఈఈ మెయిన్స్‌లో పోటీ పరీక్షా ఫలితాల్లో ఆలిండియా ఓపెన్ కేటగిరీ ర్యాంకులు వరుసగా 1, 5, 6, 7, 8, 10, 12 నారా యణ సంస్థల విద్యార్థులు కైవసం చేసుకున్నట్లు అకడమిక్ ఇన్‌చార్జి తార్నాక చంద్రశేఖర్, డిజిఎం శ్రీనివాసరెడ్డి, కోర్‌డీన్ వీరగంధం శ్రీనివాసరావు తెలిపారు. అన్ని కేటగిరీల్లో వరుసగా వెయ్యిలోపు 9 మంది, బి.ధరణి 195వ ర్యాంకు, బి.చైతన్య 405వ ర్యాంకు, ఎన్.శ్యామ్‌కుమార్ 473వ ర్యాంకు, జె.హర్షిత 514వ ర్యాంకు, ఎ.అఖిల్ రాజేంద్రన్ 583, టి.మహాలక్ష్మి 596, కె.వెంకట సాయి పవన్‌కుమార్ 736, కె.రోహిత్ 867, వి.సైనీ 939, రెండువేలో లోపు 19 మందికి, ఐదువేల లోపు 32 మంది, పదివేల లోపు 58 మంది అత్యుత్తమ ర్యాంకులు సాధించారన్నారు. ఆయా విద్యార్థు లను చంద్రశేఖర్, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరావు, ఏజియం హనుమంతరావు అభినందించారు.

ఆర్థరైటిస్‌పై హిందూ ఫార్మసీలో అవగాహన సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

హిందూ ఫార్మసీ కళాశాలలో ఆర్థరైటిస్‌పై అవగాహనా సదస్సు స్థానిక అమరావతి రోడ్డులో హిందూ ఫార్మసీ కళాశాలలో గుంటూరులోని జిజిహెచ్ ఆర్థోపెడిక్స్ విభాగాధిపతి డాక్టర్ ఎస్.ఎస్.వి.రమణ ఫార్మసీ విద్యార్థులకు ఆర్థ్రైటిస్‌పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం అధ్యక్షతన జరిగిన సభలో డాక్టర్ ఎస్ఎస్‌వి రమణ మాట్లాడుతూ జువినైల్ ఆర్థ్రైటిస్, రుమటాయిడ్ ఫీవర్, బసిల్లో ఆర్థ్రైటిస్, స్పాండిలో ఆర్థ్రైటిస్, రుమటాయిడ్ ఆర్థ్రైటిస్, ఓస్టియో ఆర్థ్రైటిస్ లక్షణాలు, వాటి నిర్ధారణ పరీక్షలు, రావటానికి గల కారణాలు, నివారణోపాయాలు మరియు చికిత్స విధానాలపై వివరంగా తెలియచేశారు. సమస్య ఏదైనా ప్రధమ దశలో గుర్తిస్తే చికిత్స చేయటం సులభమన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయటం వలన, సమతుల్య ఆహారం తీసుకోవటం వలన ఎలాంటి ఆర్థ్రైటిస్ అయినా నివారించవచ్చని అన్నారు. అనంతరం కళాశాల యాజమాన్యం శాలువా మొమెంటోతో సత్కరించారు. ఈసందర్భంగా కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూదనరావు, డాక్టర్ ఎస్.ఎస్.వి. రమణ అభినందనలను తెలియచేశారు.ఈకార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవికుమార్, ఫార్మా.డి.డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్‌వి రమణను సత్కరిస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు